ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 84 | మంగళవారం 23 డిసెంబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## పవన్‌ని కలసిన స్వాతి రోజా

జెన్ జి వ్లాగర్ స్వాతి రోజాకు పవన్ అభినందనలు

ఆమె సాహస యాత్రలపై డిప్యూటీ సిఎం ఆరా




**అమరావతి, డిసెంబర్ 22 :** దేశవ్యాప్తంగా బైక్‌పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్ జి వ్లాగర్ స్వాతి రోజాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (మిగతా 2లో)

## పవన్, ఎన్టీఆర్‌ల పిటీషన్లపై విచారణ

ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 22 :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై (మిగతా 2లో)



# ఇక బెల్టు తీద్దాం

## ఆదాయం కాదు... ప్రజారోగ్యం ముఖ్యం

- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన..
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ..
- బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం .
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు..

**అమరావతి, డిసెంబర్ 22 :** లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన (మిగతా 2లో)

### అమరావతిలో జరుగుతున్న పనుల

## ప్రగతిపై ఆరా

సిఆర్‌డిఎ అధికారులతో చంద్రబాబు సమావేశం



**అమరావతి, డిసెంబర్ 22 :** రాజధాని అమరావతిలో జరుగుతున్న అనేక పనులు, అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీసారు. సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు (మిగతా 2లో)

### యువతకు వేదికగా జనసేన

## పదవి-బాధ్యత

జన సైనికుల సమావేశంలో పవన్ కళ్యాణ్

**గుంటూరు, డిసెంబర్ 22 :** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్దాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన



'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని (మిగతా 2లో)

## ఎంజీ నరేగాకు తూట్లు

- జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి..
- ఆర్‌ఎసెస్ భావజాలంతో పనిచేస్తున్న మోడీ..
- పిరికి పందల్లా మారిన సిఎం, డిప్యూటి సిఎం, మాజీ సీఎం..
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన లెఫ్ట్ పార్టీలు..




**విజయవాడ, డిసెంబర్ 22 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి -జి రాం జి 2025 (వికసిత్ భారత్-గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజివికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా (మిగతా 2లో)

## రన్‌వే పైనే పరీక్ష

8వేల మంది రన్‌వేపై నేలపైనే కూర్చొని పరీక్ష

సోషల్ మీడియాలో వైరల్



**భువనేశ్వర్, డిసెంబర్ 22 :** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. (మిగతా 2లో)

## బాహుబలి రాకెట్

ఇస్రో మరో భారీ ప్రయత్నం

24 బాహుబలి రాకెట్ ప్రయోగం



**నెల్లూరు, డిసెంబర్ 22 :** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54 గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5 మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల (మిగతా 2లో)

## అన్నా దమ్ముల హత్య

- పల్నాడులో మరో దారుణం..
- దుర్గి మండలం అడిగొప్పలలో ఈ ఘటన ..
- తమ్ముడు కొత్తా హనుమంతు, అన్న కొత్తా శ్రీరాం మూర్తి హతం..



**పల్నాడు, డిసెంబర్ 22 :** పల్నాడు జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. అన్నదమ్ములను గుర్తుతెలియని వ్యక్తులు నరికి చంపారు. దుర్గి మండలం అడిగొప్పలలో ఈ ఘటన జరిగింది. తమ్ముడు కొత్తా హనుమంతు, అన్న కొత్తా శ్రీరాంమూర్తిని ఆదివారం అర్ధరాత్రి వేటకొడవళ్లతో హతమార్చారు. హనుమంతును గ్రామం మధ్యలో.. శ్రీరాంమూర్తిని అమ్మవారి గుడి సమీపంలో అత్యంత కిరాతకంగా చంపేశారు. మృతులిద్దరినీ తెదేపా సానుభూతిపరులుగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ జంట హత్యలపై పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆయన మాట్లాడారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

## అన్నా - చెల్లి కలసిపోతారు

- తెరపైకి జగన్..షర్మిల గురించి చర్చ
- షర్మిల తీరులో మార్పు కనిపిస్తోంది..
- జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం..
- అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టి పారేయలేం
- గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిలో మార్పు వచ్చింది..
- మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్‌రెడ్డి జోస్యం..

**అమరావతి, డిసెంబర్ 22 :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం. మాజీ సీఎం జగన్ - పీసీసీ చీఫ్ షర్మిల గురించి మరో సారి చర్చ మొదలైంది. తన అన్న జగన్ తో విభేదించిన తరువాత షర్మిల తొలుత తెలంగాణలో సొంత పార్టీతో రాజకీయం చేసారు. తరువాత కాంగ్రెస్ లో చేరి ఏపీలో పీసీసీ చీఫ్ అయ్యారు. 2024 లో పోటీ చేసి ఓడిపోయారు. జగన్ ను టార్గెట్ చేయటానికి ప్రాధాన్యత ఇచ్చిన షర్మిల తీరులో కొంత కాలంగా మార్పు కనిపిస్తోంది. కాగా.. ఇప్పుడు అన్నా - చెల్లి తిరిగి కలిసిపోతున్నారని పులివెందుల వైసీపీ సీనియర్ నేత చెప్పిన అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి. మాజీ సీఎం జగన్ పీసీసీ చీఫ్ షర్మిల తిరిగి త్వరలోనే కలిసిపోయే అవకాశాలు ఉన్నాయని కడప జిల్లా పులివెందుల కు చెందిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. జగన్‌కు చెల్లెలు అంటే అభిమానమని, ఆయన ఎప్పుడూ తప్పులు



చేయరని సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం వైఎస్ షర్మిల ఏపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తూ, కూటమిపైనే విమర్శలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. గతంలో చేసిన విదంగా జగన్‌పై ఆరోపణలు చేయడం లేదన్నారు. ఇది మంచి పరిణామమని, అందరూ స్వాగతించాల్సిందేనని అన్నారు. జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ (మిగతా 2లో)

# స్పీకర్ అయ్యాక మాట్లాడటం తగ్గింది

## బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నా

## ఏపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి




**విజయవాడ, డిసెంబర్ 22 :**

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితం, స్పీకర్ బాధ్యతలు, సైబర్ నేరాలు, యువత పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ కావడానికి ముందు తాను ఎక్కువగా మాట్లాడే వాడినని, స్పీకర్ అయిన తర్వాత మాత్రం నోటికి ఎ÷-లాస్టర్ వేసినట్టయ్యిందని వ్యాఖ్యానించారు. సభలో కూర్చుని ఆదేశాలు ఇవ్వడం తప్ప గత రెండేళ్లుగా మాట్లాడే అవకాశం లేదని అన్నారు. స్పీకర్ పదవి చాలా బాధ్యతాయుతమైనదని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక, టెక్నాలజీ పెరుగుతున్నందుకు సంతోషమే కానీ, అదే స్థాయిలో నేరాలు కూడా పెరుగుతున్నాయని అయ్యన్న పాత్రుడు ఆందోళన వ్యక్తం చేశారు. మనకు తెలియకుండానే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు మాయం అవుతోందని, సైబర్ నేరాలు తీవ్ర స్థాయికి చేరాయని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందని వెల్లడించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి ఈ కాలేజీకి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్న అయ్యన్న పాత్రుడు.. సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కాలేజీ యాజమాన్యం చేసిన మంచి పని అని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి టెక్నాలజీ అరుదని, సైబర్ క్రైమ్‌పై మొదటిసారి ఈ స్థాయిలో టెక్నాలజీని ఇక్కడ తీసుకువచ్చారని అన్నారు. ఈ విభాగం కోసం కేవీ రావు రూ.1 కోటి 37 లక్షలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం డిజిటల్ వినియోగం భారీగా పెరిగిందని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖకు టెక్నాలజీపై పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ తెలియకపోతే సైబర్ నేరాలను అదుపు చేయడం కష్టమని, పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే, సైబర్ క్రైమ్‌పై ప్రభుత్వం భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సైబర్ టెక్నాలజీ చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. తాను మొదట రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదని అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత ఆయన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని, ఎన్టీఆర్‌ను కలిసిన తరువాత ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నామని చెప్పారని వివరించారు. వయసు సరిపోలేదని మొదట తటపటాయించినా, ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని చెప్పారు. ఎన్టీఆర్ దయవల్ల 8 సార్లు ఎమ్మెల్యేగా, 6 సార్లు మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు స్పీకర్‌గా ఉన్నానని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కొంత మేర భ్రష్టుపట్టాయని వ్యాఖ్యానించిన అయ్యన్న పాత్రుడు, యువకులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యువత తీసుకునే నిర్ణయాలు న్యాయంగా, వేగంగా ఉంటాయని చెప్పారు. ఇటీవల నిర్వహించిన మాక్ అసెంబ్లీని ప్రస్తావిస్తూ, చిన్న పిల్లలు ఎమ్మెల్యేలు, మంత్రులుగా పాత్రలు పోషించారని, వారు తమకంటే కూడా చాలా బాగా వ్యవహరించారని అన్నారు. చిన్న వయసులోనే ఇంత ప్రతిభ కనబరుస్తున్న పిల్లలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# విశ్వసనీయత పెంచే యత్నం

## సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ

## వీసా దుర్వినియోగం అరికట్టడానికే అని వెల్లడి






**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 22 :**

అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.



# రన్‌వే పైనే పరీక్ష

(మొదటి పేజి (తరువాయి)

డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.

వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

# ఎంజీ నరేగాకు తూట్లు

(మొదటి పేజి (తరువాయి)

ఖండించాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేప్పట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ? ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్మున్ని అవమానిస్తున్న బిజెపినీ నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు. జి రామ్ జి బిల్లు రద్దు చేసే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ?. మోడీ, అమిత్ షాలు ప్రజల్లో మహాత్మా గాంధీ పేరు వినపడకూడదనే కుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. కరువు ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ తప్పుబట్టారు. కొత్త చట్టం రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమినేతలు తమ స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారంటూ ధ్వజమెత్తారు. నేరేగా స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు గ్రామీణ ప్రాంత రైతు కూలీల పక్షాన నిలబడి చిత్తశుద్ధితో పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్, ఎస్ యు సి ఐ నాయకులు సుధీర్, న్యూ డెమోక్రసీ నేత రామకృష్ణ, లిబరేషన్ నాయకులు ఈశ్వర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు బోయి సత్య బాబు, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లి కలిసిపోతారు



(మొదటి పేజి (తరువాయి)

కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. జగన్ తో విభేదించిన తరువాత తొలిసారి తన అన్న జన్మదినం వేళ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి సమాధానంగా జగన్ సైతం ప్రత్యేకంగా షర్మిలను అమ్మా అంటూ ప్రేమ చూపించారు. దీని ద్వారా ఇద్దరి మధ్య తిరిగి సానుకూల వాతావరణం ఏర్పడుతున్నట్లు చర్చ జరుగుతోంది. అయితే, అసలు ఇది సాధ్యమా కాదా అనేది కాలమే డిసైడ్ చేయాల్సి ఉంది. కాగా.. ఈ వ్యవహారం మాత్రం వైసీపీతో సహా ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చగా మారింది.

# పులివెందులలో వైయస్ జగన్ పర్యటన

**అమరావతి, డిసెంబర్ 22 :**

నేటి (డిసెంబర్ 23 మంగళవారం) నుంచి వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పులివెందులలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. రేపు(మంగళవారం) పులివెందుల క్యాంప్ ఆఫీస్లోలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు.

ఎల్లుండి(బుధవారం) ఉదయం ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలకు హాజరుకానున్నారు. సాయంత్రం భాకరాపురం క్యాంప్ ఆఫీస్లో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. 25న ఉదయం 8.30 గంటలకు సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకలకు హాజరు కానున్నారు.

23.12.2025(మంగళవారం) షెడ్యూల్:

సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్ లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

24.12.2025(బుధవారం) షెడ్యూల్:

ఉదయం 10.30 గంటలకు పులివెందుల నుంచి ఇడుపులపాయ చేరుకుని ప్రేయర్ హాల్లో జరిగే క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్లి భాకరాపురం క్యాంప్ ఆఫీస్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు



25.12.2025(గురువారం) షెడ్యూల్:

ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత 10.30 గంటలకు పులివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.

# బాహుబలి రాకెట్

(మొదటి పేజి (తరువాయి)

7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# పవన్‌ని కలసిన స్వాతీ రోజా

(మొదటి పేజి (తరువాయి)



అభినందనలు తెలిపారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ని స్వాతి రోజా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించినప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్‌ని కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కళ్యాణ్ పంచుకున్నారు.

# ఇక బెల్టు తీద్దాం

(మొదటి పేజి (తరువాయి)

వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

# పవన్, ఎన్టీఆర్ పిటీషన్లపై విచారణ

(మొదటి పేజి (తరువాయి)

ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# పనుల ప్రగతిపై ఆరా

(మొదటి పేజి (తరువాయి)

కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు. రాజధానిలో అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సీఆర్డీఏ అథారిటీ సమీక్షించనున్నది. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు- మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర్ణయం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# యువతకు వేదికగా జనసేన

(మొదటి పేజి (తరువాయి)

తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.



ఎంపీడీవో విజయ నరసింహారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా సిపిఐ ధర్నా

**కనేకల్, డిసెంబర్ 22:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కనేకల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి ఎం గౌస్ పీరా, సహాయ కార్యదర్శి ముల్లా శర్మవలి మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల్లో ఉపాధి లేక వలసలు పోతున్న సమయంలో అప్పట్లో సిపిఐ పార్లమెంట్లో పేద ప్రజలు కూలీలకు ఉపాధి లేక ఆకలితో అలమటిస్తుంటే తక్షణమే గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పని ప్రవేశపెట్టాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు సూచించారన్నారు.పార్లమెంట్లో పోరాడి జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పెట్టాలని అప్పట్లో సిపిఐ వామపక్షాలతో సంప్రదింపులు జరిపి దానికి పార్లమెంట్లో చట్టం ఖరారు చేశారన్నారు. అయితే ఎన్డిఏ ప్రభుత్వం ఎండిఏ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు తొలగించి వి బి జి రామ్ పేర ఉపాధి చట్టం పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వామపక్షాల ఆమోదం పొందకుండా వారికి మిత్రపక్షాల ఎంపీలు ఉన్నందున మొండి వైఖరిగా వారు పెట్టిన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందిందన్నారు. ఆ బిల్లును రాజ్యసభకు పంపించే సమయంలో రాజ్యసభలో బిజెపికి మెజార్టీ లేనందున బిల్లును వ్యతిరేకించారన్నారు. బిల్లును ఉపసంహరించుకోని పక్షంలో బిజెపి మేడలు వంచైనా పోరాటాలు చేసి బిల్లు రద్దు పరిచేంత వరకు పోరాడుతుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కమిటీ ఎస్బిటి నెంబర్ కాకడి జిలాన్, సీనియర్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మన్న, తిప్పేస్వామి, దాదా పీర్, అసిఫ్, దేవరాజు, రవి, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల సహాయ కార్యదర్శి సర్వస్ బి, పద్మ,మండల కోశాధికారి లలిత, ఇందిరమ్మ కాలనీ శాఖ కార్యదర్శి సలీమా, ఉపాధి హామీ కూలీలు తదితర మహిళలు పాల్గొన్నారు.

## కనేకల్ ఎస్సై నాగమధుకు సన్మానం
**మండల వైఎస్సార్సీపి నాయకులు..**

**కనేకల్, డిసెంబర్ 22:**
కనేకల్ ఎస్సై నాగ మధును మండల వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకుతు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే ఏ బి సి డి రాష్ట్ర అవార్డు గ్రహీత అయిన కనేకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగమధు అవార్డుకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. చక్కని బాధ్యతలు నిర్వర్తిస్తూ మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం జరగకుండా బాధ్యతలు చేపడుతున్నారని అన్నారు. ఇలాంటి అద్భుతమైన అవార్డులను మరెన్నో గెలుచుకొని,రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలన్నారు. వారు వారి కుటుంబ సభ్యులు ఆయువారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ట్రెజరర్ నాగిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మారంపల్లి మరెన్నో జిల్లా పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఆర్కే బద్రి జిల్లా వాణిజ్య వివాహం ప్రధాన కార్యదర్శి పుల్లంపల్లి పెద్దారెడ్డి మాజీ సర్పంచ్ లోకేష్ గౌడ్ ఎంపీటీసీ శరవయ్య మక్బూల్ బాషా తదితరులు పాల్గొన్నారు.




కనేకల్ ఎస్సై నాగమధును సత్కరిస్తున్న మండల వైకాపా నాయకులు

## మన భవిష్యత్తుకు ఓటు వేయండి
**రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు..**
**భరత్ సురేంద్ రెడ్డి వేలూరి విస్తృత ప్రచారం..**

**తాడిపత్రి, డిసెంబర్ 22:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రముఖ న్యాయవాది, హైకోర్టు అడ్వకేట్ భరత్ సురేంద్ రెడ్డి వేలూరి న్యాయవాదులు పారదర్శకత సంక్షేమం ఐక్యత అనే స్పష్టమైన దార్శనికతతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, గుత్తి, గుంతకల్ ప్రాంతాల్లోని కోర్టులను సందర్శించి అక్కడ పనిచేస్తున్న న్యాయవాదులను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ముఖ్యంగా తాడిపత్రి కోర్టులోని న్యాయవాదులతో సమావేశమై తన అభ్యర్థిత్వ లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణపై వివరించారు.
ఈ సందర్భంగా భరత్ సురేంద్ రెడ్డి మాట్లాడుతూ తాను బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైతే న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని పని చేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న వెల్ఫేర్ నిధులను 10 లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బార్ కౌన్సిల్ స్థాయిలో యువ న్యాయవాదులకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి తరగతులు నిర్వహించి వారి వృత్తిపరమైన ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తానన్నారు. ప్రతి న్యాయవాదికి ప్రయోజనం చేకూరేలా హెల్త్ స్కీమ్ అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా 35 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు గల న్యాయవాదులకు వెల్ఫేర్ పథకాలలో అవకాశం కల్పించేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన సీనియర్ న్యాయవాదులు రమేష్ నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మునయ్య, హనీఫ్ భాష, సాహుల్, శ్రీనివాసులు, కృష్ణయ్య, శివయ్యలను మర్యాదపూర్వకంగా కలసి మద్దతు కోరారు. స్పందించిన సీనియర్ న్యాయవాదులు భరత్ సురేంద్ రెడ్డి అభ్యర్థిత్వానికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, ప్రతి న్యాయవాదితో మాట్లాడి ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు. న్యాయవాదుల ఐక్యత, సంక్షేమం, పారదర్శక పరిపాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్న భరత్ సురేంద్ రెడ్డి వేలూరి అభ్యర్థిత్వానికి జిల్లావ్యాప్తంగా న్యాయవాదుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భరత్ సురేంద్ రెడ్డి వెంట జహీరుద్దీన్, సయ్యద్, రవి కిషోర్, మాజీ అడిషనల్ బాలకృష్ణ, థామస్ రాజ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



భరత్ సురేంద్ రెడ్డికి మద్దతు తెలుపుతున్న తాడిపత్రి న్యాయవాదులు

**దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన**
# గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

### సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.. శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి.. ఎంఈఓ హరికృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు..

**బెళుగుప్ప, డిసెంబర్ 22:**
భారతదేశ కీర్తిని అపారమైన మేధస్సుతో ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన అపారమైన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని మండల విద్యాశాఖ అధికారి -2 హరికృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు హాజరయ్యారు. వీరు కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలసి భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ



సన్ రైజర్స్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ- 2 హరికృష్ణ

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరు అని పేర్కొన్నారు. ఆయన అపార గణిత మేధాశక్తికి దేశం గర్వించ దగ్గదన్నారు. ఆయన జీవిత విశేషాలను, ఆయన కనుగొన్న గణిత సూత్రాలు, మ్యాజిక్స్ స్క్వేర్ 1729, తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ గణితంలో రాణించాలన్నారు. మన నిత్యజీవితం గణితంతో ముడిపడి ఉందన్నారు. అనంతరం విద్యార్థులు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ వివరిస్తూ, మ్యాథ్స్ క్లబ్ ద్వారా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల గణిత నమూనాల సహాయంతో వివరించడం ఎంతగానో ఆకట్టుకుంది. గణితంలో గమ్మత్తులు, మెజర్మెంట్ పార్క్, గణితం స్కిట్ ను చిన్నారుల వేషధారణలతో అద్భుతంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు కరస్పాండెంట్ మారిన పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ తిప్పేస్వామి ఉపాధ్యాయ బృందం సంధ్య,శైలజ, భారతి, రషీద, మమత,నాగవేణి, మాలశ్రీ, శిరీష,ఎర్రిస్వామి, నవీన, అంజలి తదితరులు పాల్గొన్నారు..



పాఠశాల విద్యార్థులు తయారుచేసిన మ్యాథ్స్ క్లబ్‌లో ఎంఈఓ -2 హరికృష్ణ, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం





మ్యాథ్స్ క్లబ్‌లో గణిత నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ- 2 హరికృష్ణ, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న

## రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలి

### ఘనంగా గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలు..

**పామిడి, డిసెంబర్ 22:**
ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావుల్లో ఒకరైన భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సిఈఓ సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ౖ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావుల్లో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంతోష్ రెడ్డి

రామానుజన్ ఒకరన్నారు. పదేళ్ళ వయసులోనే శ్రీనివాస రామానుజన్ కు గణిత శాస్రంతో అనుభందం ఏర్పడిందన్నారు. అతిచిన్న వయసులో ఆయన గణితం పట్ల ప్రకృతి సిద్దమైన ప్రతిభ కనబరిచేవాడని తెలిపారు. 1962లో భారత ప్రభుత్వం స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయటమే కాకుండా శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్బంగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్సింగ్ జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారని గుర్తు చేశారు. జాతీయ గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శనంగా తీసుకొని విద్యార్థులంతా ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు వివిద రకాలుగా గణిత భావాలను చార్టుల రూపంలో ప్రదర్శిస్తూ వాటి గురించి వివరించటం పలువురిని ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ రకాలుగా గణిత భావాలను చార్టుల రూపంలో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

### యాడికి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళులు ..

**యాడికి, డిసెంబర్ 22:**
భారతదేశ కీర్తిని అపారమైన మేధస్సుతో ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన అపారమైన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని మండల విద్యాశాఖ అధికారి కాశప్ప. ఎంఈఓ 2 సీతారామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈఓ 2 సీతారామాంజనేయులు అధ్యక్షతన ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కాశప్ప, హాజరయ్యారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలసి భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరు అని పేర్కొన్నారు. ఆయన అపార గణిత మేధాశక్తికి దేశం గర్వించ దగ్గదన్నారు. ఆయన జీవిత విశేషాలను, ఆయన కనుగొన్న గణిత సూత్రాలు, మ్యాజిక్స్ స్క్వేర్ 1729, తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ గణితంలో రాణించాలన్నారు.



గణిత నమూనాల వాటిని ప్రారంభం చేస్తున్న ఎంఈఓ కాశప్ప

మన నిత్యజీవితం గణితంతో ముడిపడి ఉందన్నారు. అనంతరం విద్యార్థులు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ వివరిస్తూ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి మల్లికార్జున రాజు ద్వారా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల గణిత నమూనాల సహాయంతో వివరించడం ఎంతగానో ఆకట్టుకుంది. ఎంఈఓ కాశప్ప ఎంఈఓ 2 సీతారామాంజనేయులు ఉపాధ్యాయుల బృందం వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప ఎంఈఓ 2 సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్. రవి కుమార్. రామాంజనేయులు. పి ఈ టి లు చంద్రకళ శివశంకర్. ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.





జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నమూనాలతో విద్యార్థులు ఉపాధ్యాయులు. పరిశీలించిన విద్యాధికారులు



వెంకటరామిరెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వైకాపా నేత వెంకటరామిరెడ్డి భౌతికకాయానికి నివాళులు
**మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి..**

**తాడిపత్రి, డిసెంబర్ 22:**
పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్ల సింగారం వెంకటరామిరెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోని వారి నివాసానికి చేరుకుని, భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



నర్సింగ్ విద్యార్థిని గౌతమికి నగదు అందిస్తున్న దృశ్యం

## పేద విద్యార్థినికి హాస్టల్ ఫీజు వితరణ

**తాడిపత్రి, డిసెంబర్ 22:**
స్థానిక వివేకానంద పాఠశాల లో సోమవారం పేద విద్యార్థిని గౌతమికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హాస్టల్ ఫీజు అందించామని వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా నారబోయిన శంకర్ మాట్లాడుతూ తాడిపత్రి మండలం కోమలి గ్రామానికి చెందిన వికలాంగుడు గంగరాజు కుమార్తె గౌతమి అనంతపురంలోని నిర్మల నర్సింగ్ కాలేజ్‌లో మొదటి సంవత్సరం చదువుతోంది. పేద విద్యార్థిని హాస్టల్ ఫీజు, ఇతర ఖర్చులకు రూ.15వేల నగదు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ నిరుపేద విద్యార్థుల కొరకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కొరకు వివిధ రకాలుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కన్వీనర్ శ్రీహరి, ఉపాధ్యక్షులు కరుణాకర్, శ్రీనివాసులు, పెద్దయ్య, చంద్రశేఖర్, సభ్యులు శంకర నారాయణస్వామి, బత్తల రాజు, సిరిగే తిరుపాల్, ఉమా మహేశ్వరి, మదన్ మోహన్ పాల్గొన్నారు.



ఎంఈఓ -2 సీతారామాంజనేయులును సన్మానిస్తున్న దృశ్యం

## ఎంఈఓ -2గా బాధ్యతలు స్వీకరించిన సీతరామాంజనేయులకు అభినందనలు
**ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల నాయకులు.**

**యాడికి, డిసెంబర్ 22 :**
యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూన్న సీతారామాంజనేయులుకు మండల విద్యాధికారి- 2గా అదనపు బాధ్యతలు అప్పగించినందున ఏపీటీఎఫ్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధి కోసం పాటుపడడానికి సంఘ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప, మండల అధ్యక్షులు రామంజి ప్రధాన కార్యదర్శి నూర్ మహమ్మద్ జిల్లా కౌన్సిలర్ నబి రసూల్ గౌరవాధ్యక్షులు జయప్రసాదరావు సంఘ సభ్యులు రవికుమార్ వారిస్ చంద్రశేఖర్ రామాంజనేయులు కృష్ణమూర్తి జయరాం రెడ్డి పాల్గొన్నారు.

## రొళ్ల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎం.గౌతమి

**రొళ్ల, డిసెంబర్ 22 :**
పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా ఎం.గౌతమి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వీరేష్ ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా పనిచేస్తున్న ఎం. గౌతమి బదిలీపై రొళ్ల స్టేషన్‌కు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎం. గౌతమి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ఉక్కుపాదం మోపుతామన్నారు.



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎం.గౌతమి

తెలుగోడు


ఈ పంట నమోదును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్

# రబీ పంట నమోదు చేయించుకోండి
### ఏవో అబ్దుల్ హక్ ...

**నల్లమాడ, డిసెంబర్ 22:**
రబీలో సాగుచేసిన పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎద్దుల వాండ్ల పల్లి పరిధిలోని పంటను సాగు చేసిన పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకు సోకే తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు తెలిపారు. అధిక దిగుబడుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. రబీ సాగు చేసిన రైతన్నలు ప్రతి ఒక్కరు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు


ఈ పంట నమోదును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్

# కృష్ణారెడ్డికి నివాళులు
### శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.

**తనకల్లు, డిసెంబర్ 22:**
తనకల్లు మండల పరిధిలోని ఎగువతోట్ల పల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, రిటైడ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తోట్లి కృష్ణారెడ్డి అంత్యక్రియలో ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పాల్గొని భౌతికయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు కావడీ ప్రవీణ్ కుమార్, సీనియర్ టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకట రెడ్డి, యువ నాయకులు మెబ్బు అనిల్ కుమార్ రెడ్డి,వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఈ పంట నమోదును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్

# నేడు ఎమ్మెస్ రాజు అభినందన సభ
### అగళి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్..

**అగళి, డిసెంబర్ 22 :**
మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, యువనాయకులు, రాజు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా బుధవారం ఉదయం 10.00 గంటలకు మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అగళి మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు.



అనంతరం మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకుని ఆయన ఆశీస్సులు పొందుతారన్నారు. అక్కడినుండి ఇరువురు వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ" లో పాల్గొంటారన్నారు. అగళి మండలంలో ఉన్న జనసేన బిజెపి టిడిపి కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అగళి మండల ప్రధాన కార్యదర్శి డి.విశ్వనాథ్ యాదవ్ కోరారు.

# వైఎస్సార్ సీపీ కార్యకర్త మంజునాథ్ మృతి
### జడ్పీటీసీ అనంతరాజు నివాళులు ..

**రోళ్ల, డిసెంబర్ 22 :**
గొట్టుగురికి లో వైఎస్సార్ సీపీ కార్యకర్త మంజునాథ్ (39) అనారోగ్యంతో మృతి చెందారు. ఈసందర్భంగా జడ్పీటీసీ,అనంతరాజు ఎంపీటీసీ, లింగరాజు సర్పంచ్,హరికృష్ణ నాయకులు నరసింహమూర్తి, హిమాచల, సిద్దరాజు తదితరులు మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.


మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన జడ్పీటీసీ అనంతరాజు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి

# ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

**అమరాపురం, డిసెంబర్ 22:**
అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ముఖ్య అతిథులు హేమావతి ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర,, లీలారాణి మాట్లాడుతూ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ గణిత నికి చేసిన కృషి వల్ల ఆయన జన్మ దినాన్ని జాతీయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. నిత్య జీవితంలో గణిత%శీ% అనేది అందరికీ ఉపయోగకరమన్నారు గణితం లేనిదే ఏ పని జరగదని చదువు వచ్చిన, రాకపోయినా ప్రతి ఒక్కరికి గణితాన్ని నిత్యం ఉపయోగిస్తున్నారని వారు తెలిపారు. గణిత పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు. గణిత శాస్త్రం బోధించు ఉపాధ్యాయులు. ముక్క లింగప్ప, ఈర నాగప్ప, ప్రకాష్, గుమ్మన్న వారు మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఆయన మహా వ్యక్తి మహనీయుడు అతని జీవిత చరిత్రను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు.
మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, లీలారాణి, ప్రకాష్, రమేష్ , పాల్గొన్న విద్యార్థినీ

# ఎమ్మెల్యే సునీతతో ఎం.ఎస్.రాజు భేటీ

### పరిటాల ఘాట్‌ను సందర్శించిన ఎం.ఎస్.రాజు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సునీత..

**అగళి, డిసెంబర్ 22 :**
శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన మడకశిర శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు ఎం.ఎస్.రాజు సోమవారం రామగిరి మండలం వెంకటాపురం వెళ్లారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి పరిటాల సునీత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎం.ఎస్.రాజు పరిటాల ఘాట్ ను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగళి పోలీస్ స్టేషన్ లో శిక్షణ పొందిన అనంతరం రామగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ప్రదీప్ రాజు గౌరవపూర్వకంగా ఎమ్మెల్యేలను కలిశారు.


ఎమ్మెల్యే పరిటాల సునీతతో చర్చిస్తున్న ఎంఎస్ రాజు


పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు ఎం ఎస్ రాజు, పరిటాల సునీత

# ఎమ్మెస్ రాజు అభినందన సభకు తరలిరండి

### వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్.. తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్.. వలస పంచాయితీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు.. నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప..

**అమరాపురం, డిసెంబర్ 22:**
నిజాయితీ, నిబద్ధతతో తెలుగుదేశం పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న మడకశిర శాసనసభ్యులు టీటీడీ బోర్డు సభ్యులు, యువనాయకులు, ఎమ్.ఎస్,రాజుని శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా బుధవారం ఉదయం 10.00 గంటలకు మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమరాపురం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, వలస పంచాయితీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప తెలిపారు. ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులార్పించి, అనంతరం మడకశిర నియోజకవర్గ ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకుని ఆయన ఆశీస్సులు పొంది అక్కడినుండి ఇరువురు వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ"లో పాల్గొంటారన్నారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని అన్నారు.






# పంచాయతీల పునర్వ్యవస్థీకరణకు వినతి

### ప్రజాభిప్రాయానికి అనుగుణంగా విభజన చేయాలి.. మండల కూటమి నాయకుల డిమాండ్..

**ముదిగుబ్బ, డిసెంబర్ 22:**
ముదిగుబ్బ మండలంలో పంచాయతీల పునర్వ్యవస్థీకరణను ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా చేపట్టాలని మండల కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ముదిగుబ్బ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శకుంతల, ఈఓఆర్డి మంజుల, ఇన్‌చార్జి తహసిల్దార్ మునిస్వామి లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీల భౌగోళిక పరిస్థితులు, జనాభా దామాషా, గ్రామాల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకొని పంచాయతీల విభజన చేపట్టాలని పేర్కొన్నారు. దూరంగా ఉన్న గ్రామాలను సమీపంలో ఉన్న పంచాయతీల్లో విలీనం చేయాలని, జనాభా సమతుల్యతతో అన్ని పంచాయతీలు సమాంతరంగా ఉండేలా పునర్వ్యవస్థీకరణ జరగాలని కోరారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలు పరిపాలనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వాటిని దగ్గరలోని పంచాయతీలకు కలపడం ద్వారా అభివృద్ధి ఫలాలు సమానంగా అందే అవకాశముందని తెలిపారు. పంచాయతీల విభజన శాస్త్రీయంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా జరిగితే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బి.రమేష్‌బాబు, ప్రభాకర్ చినగాని నరసింహ యాదవ్, బీజేపీ నాయకులు సోముల ప్రకాష్, రామకృష్ణ, మోహన్, చిన్న శ్రీనివాసులు, పుల్లయ్య, రమేష్, అశోక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, నరసింహులు పాల్గొన్నారు. పంచాయతీల పునర్వ్యవస్థీకరణపై అధికారులు సానుకూలంగా స్పందించాలని, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.


ఎంపీడీవో శకుంతలకు వినతిపత్రం ఇస్తున్న కూటమి నాయకులు


సమావేశంలో చర్చిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

# యాదవ సంఘం ప్రతినిధుల ఆత్మీయ సమావేశం


**అగళి, డిసెంబర్ 22 :**
మడకశిర నియోజకవర్గం యాదవ సంఘం ప్రతినిధుల సమావేశం సోమవారం మడకశిర టౌన్ యాదవ కళ్యాణ మంటపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యాదవుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, కుల గణన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. స్థానిక ఎన్నికలలోపు కులగణన నిర్వహించాలని, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ,రాజకీయ అవకాశాలు కల్పించాలని, యాదవుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం చేయాలని, గ్రామస్థాయి నుంచి చట్టసభల వరకు సమతుల్యమైన అవకాశాలు కల్పించాలని, బీసీ కులాల్లో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని యాదవ కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు
శ్రీ సత్యసాయి జిల్లా యాదవుల ఆత్మీయ సమావేశం ఈనెల 28న పుట్టపర్తిలోని సాయి ఆరామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిచ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి యాదవ్ పాల్గొంటారన్నారు.

# ఎమ్మెస్ రాజు స్వాగతానికి తరలిరండి

### మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి .. మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు అను స్టూడియో అమరాపురం డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు



**అమరాపురం డిసెంబర్ 22.**
ఎమ్మెల్యే రాజు అభినందన సభకు మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని అమరాపురం మండలం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి , మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక అయిన టిటిడి పాలకమండలి సభ్యులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మొట్టమొదటిసారిగా మడకశిరకు విచ్చేయుచున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి అమరాపురం మండలం నుండి అధిక సంఖ్యలో తెలుగు శ్రేణులు హాజరు కావాలని మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు కోరారు. బుధవారం 10 గంటలకు మడకశిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రోళ్ల, డిసెంబర్ 22 :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నివృత ప్రధానోపాధ్యాయులు దాసేగౌడు హాజరై అయన మాట్లాడుతూ గణితం నిత్యజీవితంలో ఎంతో అవసరమని గణితంలో వేగం,ఖచ్చితత్వం అవసరమని పేర్కొన్నారు. అదేవిదంగా గణిత మెలుకువలను విద్యార్థులు అలవరుచుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నివృత ఉపాధ్యాయులు జయశంకర్ ఉపాధ్యాయులు మహాదేవప్ప, యంజారప్ప రెడ్డప్ప, చంద్రమౌళి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..


నివృత ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు


శ్రీనివాస్ రామానుజం చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్నా ఉపాధ్యాయులు

# ఆటో బోల్తా.. ముగ్గురికి తీవ్రగాయాలు..

**బత్తలపల్లి, డిసెంబర్ 22:**
అనంతపురం- కదిరి జాతీయ రహదారిపై బత్తలపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కుక్కను తప్పించబోయి ఆటో బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద వివరాలు.. మండలంలోని రాఘవంపల్లి గ్రామానికి చెందిన పూల రమేష్ తన కుమార్తె లిఖిత పదవ తరగతి, కుమారుడు ఈశ్వర్ ఏడవ తరగతి చదువుతున్న వీరిని పాఠశాలలో దింపేందుకు ఆటోలో బత్తలపల్లికి బయలుదేరారు. బత్తలపల్లి లోని ఎస్టీ కాలనీకి వెళ్లే దారిలో అకస్మాత్తుగా ఒక కుక్క అడ్డు వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో వాహనం ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రమేష్ తో పాటు ఆయన ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే రాఘవంపల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు బాధితులకు ప్రథమ చికిత్స అందించి ఎవరికి ప్రాణాపాయం లేదని నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



ప్రమాదంలో గాయపడిన పూల రమేష్, ఈశ్వర్


శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

## జెడ్పీ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉమా రాజేశ్వరమ్మ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ అపర మేధావి అని, రామానుజన్ భారతదేశం గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్త అని కొనియాడారు. గణితం ప్రతి ఒక్కరి నిత్యజీవితంతో ముడిపడి ఉంటుందని, జీవిత అనుభవాలను గణితానికి అన్వయించి గణితాన్ని నేర్చుకోవాలన్నారు. అలాగే గణిత భావనలు బాగా అవగాహన చేసుకుంటే గణితం చాలా సులభమని, సైన్స్ ను అర్థం చేసుకోవాలంటే గణితం చాలా అత్యావశ్యకమని తెలిపారు. కాబట్టి అందరూ గణితాన్ని ఇష్టంతో కష్టపడి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అలాగే పాఠశాల విద్యార్థులు రామనుజన్ జీవిత చరిత్రలోనే కొన్ని ముఖ్యమైన అంశాలను తమ తోటి విద్యార్థులకు తెలియజేశారు. అంతకంటే ముందు రోజులలో పాఠశాలలో నిర్వహించిన గణిత క్విజ్ విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం

## జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో ముళ్ల కంపలు తొలగింపు

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న సహకారంతో సోమవారం జేసీబీ ద్వారా ముళ్ల కంపలను తొలగించారు. ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మన్న, టీడీపీ నాయకులు నరసింహులు, మానప్ప, నగేష్, వీరేష్, బసప్ప, అయ్యప్ప, రాజు మాట్లాడుతూ పాఠశాలలో క్రీడా మైదానం గుంతలమయంగా ఉండటంతో పిల్లలు ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో జేసీబితో ముళ్ల కంపలను తొలగించి, గుంతలను చదును చేయించినట్లు తెలిపారు. అలాగే పాఠశాలలో 275 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారికి కేవలం నాలుగు గదులు మాత్రమే ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా 5 అదనపు తరగతి గదులు కావాలన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరారు.

## రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం

**కౌతాళం, డిసెంబర్ 22:**
కౌతాళంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి నూతన ప్రతిష్టాపన జరిగి 48 రోజులు పూర్తి కావడంతో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మండల కాలం పూర్తికావడంతో మఠం పీఠాధిపతులు అజాత శంభు లింగ స్వాము పూజల్లో పాల్గొన్నారు. కౌతాళం ఖాదర్ లింగ పీఠాధిపతులు, జన్మోర్ వసాలి తాత, పాల్గొన్నారు, తెలుగుదేశం నాయకులు కాశీ విశ్వనాథ్ , సిద్దు పూజారి తాత, సక్రి తిక్కయ్య, బిజెపి నభి సాబ్, సిద్దు,బారికి నాగరాజా, లక్ష్మణ, బసవ, సుగురప్ప, మౌలా, తదితరులు ప్రజలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కాశీ విశ్వనాథ్ పూజారి లింగన్న చక్కెర తిక్కయ్య బారికి నాగరాజ్ బసవరాజ్ సుగురప్ప శ్రీరామ్ పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


కాశీ విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు

## మెడికల్ కాలేజీ వద్ద వామపక్షాల ఆందోళన

**ఆదోని డిసెంబర్ 22**
ఆదోని మెడికల్ కాలేజీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం బహుజన్ సమాజ్ పార్టీ విద్యార్థి సంఘాలు బీడీఎస్ఎఫ్ పి డి ఎస్ యు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ పిడిఎస్ఓ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ముందు ధర్నా నిర్వహించారు. మెడికల్ కాలేజ్ ని పరిశీలన చేసిన పార్టీలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోర్సీ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు ,సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోస్ పార్టీ మల్లికార్జున, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఆదోని మెడికల్ కాలేజీ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం.ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

### మాథ్స్ ప్రాజెక్టు తయారీ, విశ్లేషణలో విజేతలకు బహుమతులు ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
పెద్దకడబూరు గ్రామంలోని రెయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ పుల్లయ్య, ప్రాథమిక పాఠశాల ఇన్ చార్జ్ ఫ్రాన్సిస్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నూర్, శ్రీరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 1887, డిసెంబర్ 22న తమిళనాడులో జన్మించారని గుర్తు చేశారు. రామానుజన్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని, 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరుగా ఎదిగారన్నారు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నారని ప్రశంసించారు. ఈయనలోని గణిత పరిశోధనా ప్రవృత్తి ఏకాంతంలోనే ఎక్కువగా అభివృద్ధి చెందిందన్నారు. తన పరిశోధనలతో అప్పట్లో ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్తలకు దగ్గరవ్వాలని ఎంతగానో ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపారు. ఎందుకంటే రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి, అప్పటి దాకా ఎవరూ పరిచయం చేయనివి, దానికితోడు వాటిని రామానుజన్ సమర్పించిన విధానం కూడా విభిన్నమైనదని, అయినా రామానుజన్ తన పట్టు విడవకుండా తన పరిశోధనను అర్థం చేసుకునే శాస్త్రవేత్తలకోసం వెతుకులాట కొనసాగించాడన్నారు. రామానుజన్ తన జీవిత కాలంలో 3900 సమస్యలకు ఫలితాలను రాబట్టారని తెలిపారు. రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.
విద్యార్థులు గణిత శాస్త్రంపై మంచి పట్టు సాధించాలని కోరారు. అనంతరం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తయారు చేసిన మాథ్స్ ప్రాజెక్టుల ప్రదర్శన, విశ్లేషణలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ గోవిందరెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ కృష్ణ, రామకృష్ణ, అశోక్, రమేష్, గీత, భార్గవి, రోజా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మ్యాథ్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన, విశ్లేషణలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం.




సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ గోవిందరెడ్డి. గణిత శాస్త్ర దినోత్సవ సభకు హాజరైన విద్యార్థులు

# బిజెపి నేతల చాయ్ పే చర్చా కార్యక్రమం

### ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం.. జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ..

**కౌతాళం, డిసెంబర్ 22:**
బిజెపి మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో చేరువ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాత్రికేయ మిత్రులతో మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరియు ముఖ్యంగా మండలంలోని అనేక సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ అధికారుల పనితీరు గురించి పాత్రికేయులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ కూడా వారికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ,సిసి రోడ్లు,విద్య మరియు వైద్యం ఇలా అనేక సమస్యల గురించి నేరుగా బిజెపి జిల్లా అధ్యక్షులకు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు మరియు ప్రజలు తెలియజేసిన సమస్యలన్నింటిని కూడా వివిధ శాఖల అధికారులకు తెలియజేసి తొందర్లోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు లి మరియు ముఖ్యంగా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం స్థానిక బిజెపి మండల అధ్యక్షులకు మరియు బిజెపి నాయకులకు తెలియజేయాలని తెలిపారు . 15 రోజుల్లోగా వివిధ శాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఒక నెట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రజలు నేరుగా వచ్చి ఆ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న మరియు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామంజి,బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్,బిజెపి మండల నాయకులు రామచంద్ర,లింగన్న,జనసేన మండల నాయకులు రామాంజనేయులు,టిడిపి మండల నాయకులు. కురుబ వీరేష్, మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ



సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్న జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ. చేరువ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

# ఉద్యాన పంటల సాగులో సస్యరక్షణ పద్దతులు పాటించాలి

### శాస్త్రవేత్త నాయక్ ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
ఉద్యాన పంటల సాగులో సస్యరక్షణ పద్దతులను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మహానంది ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త నాయక్ స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో ఉద్యానవన శాఖ మండల అధికారిణి అపర్ణ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగులో సస్యరక్షణ పద్దతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నాయక్ మాట్లాడుతూ మిరప, ఉల్లి, బొప్పాయి వంటి పంటల సాగు, ఇందుకు సంబంధించిన వివిధ దశలలో సోకే తెగుళ్లు, వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. కాయకుళ్లు, బూడిదె తెగుళ్లు, తామర పురుగు నివారణ, నల్లదోమ నివారణ, జీవన ఎరువుల ఉపయోగాలు, కాయకమ్మ తెగుళు గురించి తెలిపారు. మిరప పంట వేయడానికి ముందే గానుగ పిండి, వేపపిండి ట్రైకోడెర్మ, సూడోమొనాస్ కలిపి భూమిలో చల్లుకోవాలని, తద్వారా కాయకుళ్లు వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. చలి తీవ్రత అధికంగా ఉండడం వలన కాయ మీద నీటి చుక్కలు నిలబడి నల్లటి మచ్చలు వచ్చి కాయకుళ్లు తెగుళుగా మారుతుందన్నారు. ట్రైకోడెర్మ, సూడోమొనాస్ కలుపుకొని మిరప కాయలకు మందు తడిసేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. తెల్లదోమ, నల్లమల, తామర పురుగు నివారణకు తగు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంట పూతదశలో రసం పీల్చే పురుగు ఆకులను ఆశ్రయించి రసాన్ని పూతను నాశనం చేయడం ద్వారా కాయ వంకరగా మారుతుందన్నారు. దీని నివారణకు ఎకరానికి 20 పసుపు, నీలి రంగు అట్టాలను పెట్టుకోవాలని సూచించారు. అనంతరం మిరప పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త నాయక్


మాట్లాడుతున్న ఉద్యాన శాఖ మండల అధికారిణి అపర్ణ


జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్‌ను కలిసిన వన్ టౌన్ సిఐ చంద్రశేఖర్

## ఆదోని ఒకటో పట్టణ సీఐగా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ

**ఆదోని, డిసెంబర్ 22:**
ఆదోని పట్టణ ఒకటో పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బి. చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు: నేరాల నియంత్రణ: పట్టణంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావచ్చని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.


బాధ్యతలు చేపట్టిన వన్ టౌన్ సిఐ చంద్రశేఖర్

## బాపులదొడ్డిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసలు వద్దు - ఉపాధి పనులు ముద్దు అనే నానుడిని ప్రతి కూలీ సార్థకం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలు కచ్చితమైన కొలతలతో పనులు చేసి రోజుకు రూ. 321 వేతనం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా బినామీలను అరికట్టినట్లయితే మంచి వేతనం పడుతుందన్నారు. వలసలు వెళ్లొద్దని, ఉపాధి పనులకు వెళ్లాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూలీలు పాల్గొన్నారు.





ఎంపీపీ పుష్పలతను సన్మానించిన దృశ్యం

## బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ పుష్పలత

**ముద్దనూరు , డిసెంబర్ 22:**
స్థానిక మండల కార్యాలయంలో సోమవారం వెన్నపూస పుష్పలత ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి,వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి,ఎంపీటీసీలు కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ బాషా, వైయస్సార్ సిపి సర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెత్త శుభ్రం చేస్తున్న సిబ్బంది

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సీఈవో ఓబులమ్మ ..**

**ముద్దనూరు , డిసెంబర్ 22:**
ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సీఈవో ఓబులమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓబులాపురంలో సోమవారం సానిటరీ పర్యవేక్షణలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఓ మాట్లాడుతూ క్లాత్ మిత్రాలు సత్త సేకరణలో తడి పొడి చెత్తను వేరు చేస్తూ డంపింగ్ యార్డుకు చేర్చాలన్నారు. ఆ కేంద్రంలో వర్మి కంపోజ్ తయారుచేసి రైతుల పంపిణీ చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విధంగా పంచాయతీలు అభివృద్ధి బాటలో నడిచేందుకు ఆస్కారం ఉందన్నారు. క్లాప్ మిత్రాలు ప్రతిరోజు సత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ రామాంజనేయులు, ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## యూటీఫ్ 4వ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

**రోళ్ల, డిసెంబర్ 22 :**
మడకశిర పట్టణంలోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ భవనములో మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విఎన్ మాలింగప్ప వై.జోగప్ప, సమన్వయకర్త టి .మూడ్లగిరియప్ప ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ భాస్కర్ ముఖ్యఅతిథిగా 4 వ జిల్లా మహాసభల పోస్టర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా యూటీఫ్ గౌరవాధ్యక్షులు కే.భూతన్న, జిల్లా కార్యదర్శి డి.నరసింహప్ప మాట్లాడుతూ 1974లో అధ్యయనము, అధ్యాపనము, సామాజిక స్ప ృహ వంటి భావాజాలంతో ఏర్పడిన యూటీఫ్ సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్స్ హక్కుల కోసం, సామాజిక చైతన్యం కోసం క ృషి చేయుచున్నదని కనుక 28 న ఆదివారం మడకశిర పట్టణములోని రోడ్లు భవనాలు విశ్రాంతి భవనము లో నిర్వహించు శ్రీ సత్య సాయి జిల్లా నాల్గవ యుటిఎఫ్ జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో యుటిఎఫ్ కామ్రేడ్స్ ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



యూటీఫ్ జిల్లా మహాసభ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశంలో పాల్గొన్న దాసిరెడ్డి

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సమావేశం

**రొళ్ల పిఎసి ఎస్ చైర్మన్ దాసిరెడ్డి ..**

**రోళ్ల, డిసెంబర్ 22 :**
అనంతపురం జిల్లా(ఉమ్మడి) సహకార సంఘం చైర్మన్ కేశవరెడ్డి అధ్యక్షతన 15 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సమావేశం సోమవారం అనంతపురంలో నిర్వహించారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థల అధ్యక్షులు సీఈఓ లు, ఏడీసీసీ బ్యాంక్ సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో రొళ్ల పిఎసి ఎస్ చైర్మన్ ఎన్. దాసిరెడ్డి పాల్గొన్నారు. రోళ్ల పి ఎ సి ఎస్ కు కాంప్లెక్స్ భవనాలు నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కేశవరెడ్డి ని కోరారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆనంద్ కేశవరెడ్డి ని కలిశారు.



చైర్మన్ కేశవరెడ్డితో సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి యువ నాయకులు ఆనంద్

# దువ్వూరులో ఉపాధి పనుల సామాజిక తనిఖీ

## 8.36 కోట్ల వ్యయంపై క్షేత్రస్థాయి విచారణ పారదర్శకతకు పెద్దపీట .. ఎంపీడీఓ సుబ్బారెడ్డి..

**దువ్వూరు, డిసెంబర్ 22:**
దువ్వూరు మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి అధ్యక్షతన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై నేటి నుంచి సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్ ) బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు అధికారులు ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా మొత్తం 8.36 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. ఇందులో ?వేతనాల రూపంలో, రూ. 6.64 కోట్లు, సామాగ్రి (మెటీరియల్) రూపంలో, రూ. 1.72 కోట్లు ఖర్చు చేశారు. ప్రతి పనిని తనిఖీ చేస్తారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో జరిగిన పీఆర్ , ఎంసీసీ పనులను తనిఖీ బృందాలు క్షుణ్ణంగా పరిశీలిస్తాయని తెలిపారు. పనుల నాణ్యత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేసిన అనంతరం, ప్రతి గ్రామంలోనూ గ్రామ సభలు నిర్వహించి సోషల్ ఆడిట్ నివేదికలను ప్రజలకు చదివి వినిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ, పీఆర్ ఏఈ సుబ్రమణ్యం, ఎస్ఆర్పీ మీరవల్లి, ఏపీఓలు వసంత కుమార్, లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియంక, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు , క్షేత్ర సహాయకులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.



సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు



గణిత భావాలను చార్టుల రూపంలో ప్రదర్శించి వివరిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

## శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా
# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### ఘనంగా రామానుజన్ జయంతి..

**అగళి, డిసెంబర్ 22:**
మండలంలోని పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావుల్లో ఒకరైన భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని అన్నారు. గొప్ప గణిత మేధావుల్లో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఒకరని అన్నారు. పదేళ్ళ వయసులోనే శ్రీనివాస రామానుజన్ కు గణిత శాస్త్రంతో అనుభందం ఏర్పడిందన్నారు. అతిచిన్న వయసులో ఆయన గణితం పట్ల ప్రకృతి సిద్ధమైన ప్రతిభ కనబరిచేవాడని తెలిపారు.
జాతీయ గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు వివిద రకాలుగా గణిత భావాలను చార్టుల రూపంలో ప్రదర్శిస్తూ వాటి గురించి వివరించటం పలువురిని ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

# బదిలీ ప్రభుత్వ అధికారులకు సర్వసాధారణం

**ముద్దనూరు , డిసెంబర్ 22:**
ప్రభుత్వ అధికారులకు బదిలీలు సర్వసాధారణమని అధికారులు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సిఐ దస్తగిరి 23 నెలల్లో మండలానికి చేసిన సేవలు గుర్తిండిపోతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎస్సై మొయిద్దీన్ మాట్లాడుతూ సీఐ దస్తగిరి, ట్రైనింగ్ చేసే సమయంలో నా బ్యాచ్ అయినా సార్ ఎప్పుడూ కలవలేదని, ఇప్పటికి కూడా నన్ను అన్నా అని పిలుస్తూ గౌరవంగా మాట్లాడుతాడని అన్నారు. అలాగే ప్రస్తుత సీఐ నాగేష్ బాబు మాట్లాడుతూ దస్తగిరి అన్న నేను స్నేహితులమని అన్నారు. వీరికి కుటుంబ స్నేహితుని అని తెలిపారు. మండలంలోని గ్రామాలప్రజలకు దస్తగిరి సేవలకు పోలీసు వ్యవస్థపై ప్రజలకు చట్టాలపై మరింత నమ్మకాన్ని చేకూరే విధంగా చేస్తానని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సీఐ దస్తగిరిని వారి సతీమణిని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు శాలవాలతో పూలమాలలతో సన్మానించారు.



సిఐ దస్తగిరి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

### ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రప్ప. .

**అమరాపురం డిసెంబర్ 22:**
హిందూపురం జూనియర్ డిగ్రీ కళాశాల ఆవరణలో గణిత శాస్త్ర దినోత్సవం. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రప్ప మాట్లాడుతూ గణితం ప్రతి ఒక్కరికి అవసరం అన్ని సబ్జెక్టులకు కూడా అనుసంధానమైనదని అనేక సమస్యలకు పరిష్కారం చూపడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని శాస్త్రీయ సాంకేతిక అధ్యయనంలో గణితం కీలకమైనదని విద్యార్థులకు తెలిపారు. సైన్స్ మరియు ఖగోళ శాస్త్రం అధ్యయనంలో గణితం ఒక ప్రాముఖ్యమైనదని ప్రపంచాన్ని 0 పరిచయం చేసినది మన భారతీయులేనని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎం.ఈ.ఓ. టి.ఎన్. సురేష్ బాబు గణిత అధ్యాపకు లు కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు కార్తికే నీ, అర్చన, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రప్ప.



రిటైర్డ్ ఎంఈఓ ఎన్. సురేష్ బాబుకు సన్మానం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రప్ప



మాట్లాడుతున్న రిటైర్డ్ ఎంఈఓ టి.ఎన్. సురేష్ బాబు. మొక్కలు నాటుతున్న దృశ్యం



పురస్కారం అందుకుంటున్న క్రిష్ణమూర్తి

## గుడిపాడు కవి టి.క్రిష్ణమూర్తి యాదవ్‌కి "గౌతమీ కవిమిత్ర" పురస్కారం

**దువ్వూరు, డిసెంబర్ 22:**
దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత మరియు కుందూ సాహితీ ప్రధాన కార్యదర్శి టి.క్రిష్ణమూర్తి యాదవ్‌ని ప్రతిష్టాత్మక "గౌతమీ కవిమిత్ర పురస్కారం - 2025" తో ఘనంగా సత్కరించారు. ఈ నెల 21వ తేదీన హైదరాబాద్, చిక్కడపల్లిలోని త్యాగరాజ గానసభలో, శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ , శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో "నీవు లేని లోకంలో" పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో క్రిష్ణమూర్తి యాదవ్ చేస్తున్న సేవలను గుర్తించి, ఆయనకు బంగారు పతకమును బహూకరించి సకల సత్కారాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ స్థాయి నుంచి వెళ్లి రాష్ట్ర రాజధానిలో ఇటువంటి అరుదైన పురస్కారాన్ని అందుకోవడం పట్ల గుడిపాడు గ్రామస్తులు మరియు సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌతమేశ్వర సాహితీ కళా సంస్థ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్, ఉపాధ్యక్షులు పొర్ల వేణుగోపాలరావు, ఆర్యాణి ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీమతి అంకా దుర్గా విజయ భవాణి, మరియు హైకోర్టు న్యాయవాది శ్రీ సోము శ్రీనివాస రెడ్డి , క్రిష్ణమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు .



విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సీఎంఆర్ టీచర్స్

## విజయవాడలో సిఆర్ఎం టీచర్ల ఆత్మగౌరవ దీక్ష

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజీలేని పోరాటం ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 22:**
విద్యా శాఖ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల (సిఆర్ఎంటి) సమస్యలపై ఏపీ సి ఆర్ ఎం టీచర్లు యునైటెడ్ ఫోరమ్ ఆధ్వర్యంలో సమర శంఖం పూరించారు. సోమవారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద భారీ ఎత్తున రాష్ట్రస్థాయి ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చారు. ముందుగా శోభన్ బాబు విగ్రహ సర్కిల్ నుండి ధర్నా చౌక్ వరకు వేలాదిమంది టీచర్లతో నిర్వహించిన భారీ ర్యాలీ విజయవాడ పురవీధుల్లో హోరెత్తింది. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ ఉపాధ్యాయులు చేసిన నినాదాలు మిన్నంటాయి. సభను ఉద్దేశించి రాష్ట్ర నాయకులు జి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వానికి పలు కీలక డిమాండ్ల నో విన్నవించారు. అర్హత కలిగిన తమ ఉద్యోగాలను తక్షణమే క్రమబద్ధీకరించాలని లేనిపక్షంలో మెరుగైన హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలి. గత ఆరు సంవత్సరాలుగా జీతాలు పెరగలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ వయసును 60 నుండి 62 ఏళ్లకు పెంచాలి. విధి నిర్వహణలో మరణించిన వారికి 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతోపాటు, వారి కుటుంబ సభ్యులను ఉద్యోగం అవకాశం కల్పించాలి. నూతనంగా తీసుకురావాలనుకుంటున్న ఏపీ క్లస్టర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ దీక్షకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయి శ్రీనివాసులు, చిరంజీవి, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు హాజరై తమ పూర్తి మద్దతును ప్రకటించారు. సి ఆర్ ఎం ఐ టీచర్ల న్యాయమైన పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల ఫోరమ్ అధ్యక్షులు శంకర్ నారాయణ, బాబు జాన్, సీనియర్ నాయకులు ప్రభాకర్, రామాంజనేయ రెడ్డి, బ్రహ్మయ్య, రమణ, మూర్తి, భాస్కర, మనోహర్, మహేష్, రమేష్, మహిళా ప్రతినిధులు లక్ష్మి, గాయత్రి, సుకన్య, తిమ్మరాజమ్మ, రిజ్వాన తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సిఆర్ఎం టీచర్ల ఆత్మగౌరవ దీక్షకు హాజరైన ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు

## ప్రమాదకర పదార్థాలతో కృత్రిమ పాలు తయారీ, విక్రయాలు

**అక్రమార్కులు ధనాపేక్ష.. రోగాల బారిన ప్రజలు..**
**కల్తీపై వినియోగదారులు చైతన్యవంతులు కావాలి ..**
**జిల్లా వినియోగదారుల ఆర్గనైజింగ్‌సెక్రటరీ సురేష్..**



**హిరమండలం, డిసెంబర్ 22:**
సమాజంలోని వినియోగిస్తున్న అన్ని రకాల పదార్థాల్లో కల్తీ దర్శనం యిస్తున్నాయని జిల్లా వినియోగదారుల ఆర్గనైజింగ్ సెక్రటరీ అందవరపు వెంకట సురేష్ తెలిపారు. సోమవారం హిరమండలంలో ఆయన మాట్లాడారు. పసిపిల్లలతో పాటు ఎన్నో విధాలుగా ఉపయోగించే పాలు కూడా కల్తీ గా మారుతుందన్నారు.ప్రమాదకర రసాయనా పదార్థాలు కల్తీ తో తయారు చేసిన కృత్రిమ పాలు విక్రయాలు వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.కొంతమంది వ్యాపారస్తులు పాలు కొరతను ఆసరాగా తీసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు.అక్రమార్కులు ధనాపేక్షతో కృత్రిమ పాలు డైరీ ఫార్ములా ద్వారా విక్రయాలు చేస్తున్నారని చెప్పారు.వీటి న తాగిన వారు జీర్ణకోశ వ్యాధులు బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.అక్రమ వ్యాపారస్తులు తయారు చేస్తున్న ఇలాంటి పాలను గతంలో అధికారులు గుర్తించి ప్రజలను రక్షించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు.ఆహారపరిరక్షణ, ప్రమాణాలు చట్టం ప్రకారం కల్తీ రుజువైతే సంబంధిత అక్రమాదారులకు మూడు సంవత్సరాలు కారాగార శిక్ష, ఐదు లక్షలు రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఆయన చెప్పారు.ఇలాంటీ కల్తీలు నివారణ కు వినియోగదారుల చైతన్య వంతులు కావాలని ఆయన సూచించారు. ఇందు కోసం నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**తాడిపత్రి, డిసెంబర్ 22:**
స్థానిక విజయనగర్ కాలనీలోని పద్మవాణి హైస్కూల్ నందు సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసుమానుజన్ చిత్ర పటానికి పాఠశాల కరస్పాండెంట్ నాగపీరయ్య, హెడ్ మిస్ట్రెస్ అలీమాలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ నాగ పీరయ్య మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ లాగా చిన్నతనం నుంచే గణితంలో పరిశోధనలు చేయలని, గణితం మనిషి మేధాశక్తిని పెంపొందిస్తుందని విద్యార్థులకు ఉద్భోధ చేశారు. తదుపరి గణితం ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 90 గణిత నమూనాలు తయారు చేసి, చక్కని విశ్లేషణ గావించారు. 6 వ తరగతి షోయబ్ అక్తర్ తయారు చేసిన ఏటీఏం నమూనా అందరిని అబ్బుర పరచింది. బటన్ నొక్క గానే డబ్బులు బయటికి రావడం, మరొక బటన్ నొక్కగానే డబ్బులను ఏటీఏం లోనికి ప్రవేశ పెట్టడంలో ఉపయోగించిన మేధాసంపత్తి అందరిని ఆకట్టకుంది. 7వతరగతి విద్యార్థి అబూ బకర్ సిద్దిం తయారు చేసిన గణిత ఆకారాలతో రోబొటిక్ యంత్రం అందరిని మంత్ర ముగ్ధులను చేసింది. 6వ తరగతి విద్యార్థి పరికేతన్ గ్రూప్ వారు పాలిగాన్ సిటి నమూన, 7వ తరగతి షహనాజ్ గ్రూప్ మ్యాథ్స్ పార్క్ నమూన, 9వ తరగతి అలీష గ్రూప్ ట్రిగనా మెట్రీ రేషియో నమూన, 8 వతరగతి లిఖిత పార్ట్స్ ఆఫ్ సర్కిల్స్ నమూన, 4వ తరగతి మహమ్మద్ యాసీన్ కూడికలు, వెచ్చింపులు, భాగింపులను గ్లాసుల సహయంతో లెక్కించే విధానం చిన్న పిల్లలను, తల్లితండ్రులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో హెడ్ మాస్టర్ మహబూబ్ బాషా, గణిత ఉపాధ్యాయుడు బాల దస్తగిరి, నాగపరమేశం, లక్ష్మీదేవి, షానవాజ్ బేగం, జ్యోతి పాల్గొన్నారు.


గణితం ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దృశ్యం


విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

# కొత్త ఉపాధి బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**యాడికి. డిసెంబర్ 22 :**
యాడికి మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త బిల్లును ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా స్పందించాలని కోరుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ ప్రతాపరెడ్డికు వినతి పత్రం అందించారు. ముందుగా యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో ఉన్న మహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి జీవో కాపీలను దగ్ధం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఐ. సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా విపక్షాలు కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ , మిషన్ అజీవిక గ్రామీణ్" అనే కొత్త బిల్లును తెచ్చిందని ఆరోపిస్తున్నారు. ఈ కొత్త బిల్లుతో ఉపాధి హామీ కూలీలకు లాభం ఏమి ఉండదని, సగటు వేతనం 240 రూపాయలకు తగ్గించడంతో పాటు పని దినాల హామీ బలహీనపడుతోందని విమర్శించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచే విధంగా కేంద్రం చర్యలు తీసుకువెళ్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి ప్రతి ఏడాది దాదాపు 10 వేల కోట్ల వ్యయం అవసరమయ్యే పరిస్థితుల్లో ఈ నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, నిపుణుల సూచనలు తీసుకోకుండా ఈ బిల్లును ఆమోదించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. తక్షణమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యధావిధిగా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్. సిపిఐ రఫీ. సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ నాయకులు గరిడీ శివన్న నబి రసూల్ రామ సుబ్బారెడ్డి శ్రీనివాసులు పెద్దరాజు సిపిఎం నాయకులు మోహన్ నారాయణ స్వామి. తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం


మహాత్మా గాంధీ విగ్రహం ముందు కొత్త బిల్లు కాపీలను తగులబెడుతున్న సిపిఐ. సిపిఎం నాయకులు.

# మతోన్మాద దాడులపై నిరసన ర్యాలీ

## కొవ్వొత్తులతో భారీ ర్యాలీ ..

**తాడిపత్రి డిసెంబర్ 22:**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని, మతోన్మాద దాడులను నిరసిస్తూ జై శ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సంఘాలు మేలుకో హిందూ ఇకనైన మేలుకోనంటు నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీతో కదం తొక్కారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు గాంధీ కట్ట నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా యల్లనూరు రోడ్డు సర్కిల్ నుండి గాంధీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మతోన్మాద దాడులను భారతీయులందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి హిందువు ఖండించాలన్నారు.
ప్రపంచవ్యాప్తంగా హిందువులు పరమత సహనం పాటించడాన్ని అసమర్థతగా తీసుకోరాదన్నారు. హిందూ సమాజం ఏకతాటిపై నిలబడితేనే మనుగడ సాధ్యమన్నారు. హిందువుల భద్రత కోసం, గౌరవం కోసం అందరూ సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ లో మైనారిటీలుగా ఉన్న హిందువులను అల్లరి మూకలు టార్గెట్ చేస్తున్నాయని, హిందూ నేతల ఇళ్లతో పాటు హిందువులను టార్గెట్ చేస్తూ అల్లరి మూకలు చెలరేగి పోతున్నాయన్నారు.



తాడిపత్రిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బంగ్లాదేశ్ లోని పలు చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన పలు దేవాయాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను, హత్యలను, దోపిడిలను, దేవాలయ విధ్వంసాలను ప్రతి హిందువు తీవ్రంగా ఖండించాలన్నారు. ర్యాలీ అనంతరం గాంధీ విగ్రహం ముందు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలుపుతూ, దాడులలో మృతి చెందిన హిందువులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ భూమా నాగ రాగిణి, మాజీ కౌన్సిలర్ జ్యోతి, భారతీయ జనతా పార్టీ నాయకులు సింగరి లక్ష్మీనారాయణ, పోతుల గంగాధర్ యాదవ్, కొల్లూరు శేష ఫణి, నరసింహ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమణ, మాధవ, కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలి

## తహసీల్దార్‌కు సిపిఐ వినతి పత్రం..

**యాడికి, డిసెంబర్ 22 :**
కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ , మిషన్ అజీవిక గ్రామీణ్ " అనే కొత్త బిల్లును తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ, రాష్ట్రాలపై భారం మోపోతోందని సిపిఐ నేతలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యము చేసుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో యధావిదగా కొనసాగించాలని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం అద్వర్యంలో పెద్దవడుగూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ సీనీయర్ నాయకులు వై. సూర్యనారాయణరెడ్డి, వడుగూరు నారాయణ సీపీఐ మండల కార్యదర్శి వి.వెంకటరాముడు యాదవ్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శివి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించిందన్నారు. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదన్నారు. వేతనాలు పెరుగుదల, పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందన్నారు. చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది. అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో అని అనుమానం కూడా ఉంది. రాష్ట్రాల మీద భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయలు సగటు వేతనం కాకుండా, 240 రూపాయలు సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా, ప్రజలు, మేధావులు, పౌర సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందిందన్నారు. గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చే ముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారన్నారు. ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనపడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మా దగ్గర డబ్బులు లేవని బీద అరుపులు అరుస్తున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారు.ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీకి బడ్జెట్ 10 వేల కోట్లు అవసరం ఉంటుందన్నారు. మరి అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదయోగ్యము కాదు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రలను వ్యతిరేకించాలి. అడగకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలన్నారు., రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏఐటియుసి మండల కార్యదర్శి హుస్సేన్ పీరా, సిపిఐ నాయకులు రంగనాయకులు, నారాయణస్వామి, ఆదినారాయణ రెడ్డి , సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర, బోయనాగరాజు, కిరణ్ మహేష్ రెడ్డి ,రామంజి, గిరి, నారాయణస్వామి ,రామకృష్ణ, సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు


తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

# కనేకల్ ఎస్సై నాగమధుకు సన్మానం

## టిడిపి నాయకులు..

**కనేకల్, డిసెంబర్ 22 :**
అనంతపురం జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డు, క్యాష్ రివార్డ్ అందుకున్న వారిలో కనేకల్ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాగమధును మండల టిడిపి నాయకులు కార్యకర్తలు సన్మానించారు. గత శుక్రవారం గౌరవ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ అవార్డును అందుకున్నారు. కాంబోడియా దేశం నుండి ఫేక్ యాప్ లు ఆపరేట్ చేస్తూ ఢిల్లీ కేంద్రంగా 100 చేపడుతున్న ముఠా పూర్తిగా గుట్టు రట్టు చేసి ఈ కేసును చేదించిన వారిలో ఎస్సై నాగ మధు తన వంతు బాధ్యతగా పనిచేశారు. ఈ కేసులు ఐదుగురు సభ్యుల నిందితులనుడి 41.20 లక్షలు నగదు, 8 సెల్ ఫోన్లు, 01కారు, 25 ఏటీఎం కార్డులు,15 బ్యాంక్ పాస్ పుస్తకాలు పుస్తకాలు, 10 చెక్కులు స్వాధీనం చేసుకున్నారు. అందుకు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు ఇచ్చింది. అవార్డుకు ఎంపికైనందుకు కనేకల్ మండలంలోని టిడిపి నాయకులు భారీ సంఖ్యలో సోమవారం కనేకల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్ఐ నాగ మధు ను గజమాలతో శాలువాల తో సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాష్ట్ర ఉపర సంఘం చైర్మన్ ఆనందరావు మాట్లాడుతూ ఎస్ఐ నాగ మధు బాధ్యతల్లో లక్షపక్షపాతంగా ఉండాలని ఇలాంటి పారతమ్యాలు చూపించకుండా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారని పట్టుదలతో ఎంతో ఓర్పు నేర్పుతో ఈ స్థాయికి దిగువ స్థాయి నుంచి చేరుకున్నారని ఇలాంటి వ్యక్తికి ప్రభువు రోజుల్లో మరిన్ని అద్భుతమైన అవార్డులు క్యాష్ రివార్డులు అందుకుంటూ అత్యున్నతమైన పదవీ బాధ్యతలు చేపడుతూ ఆయురారోగ్యాలతో కుటుంబంతో పిల్ల, పాపలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి కన్వీనర్ లాలెప్ప, సహకారం బ్యాంకు అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా మాజీ ఎంపీపీ మాబు సాహెబ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాష, గరుడ చెడు ఆనంద్ రెడ్డి, వన్నూరు స్వామి, మారుతి ప్రసాద్,జలందర్, ముజ్జు తదితర టిడిపి యూత్ నాయకులు పాల్గొన్నారు.



ఎస్సై నాగమధును సత్కరిస్తున్న మండల టిడిపి నాయకులు



ఎస్ఐ నాగమధును సత్కరిస్తున్న మండల టిడిపి యూత్ నాయకులు

# ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

**పరారీలో మరో ముగ్గురు దొంగలు..**
**1.44 లక్షల నగదు, 34 గ్రాముల బంగారు నగలు, 15 తులాల వెండి నగలు స్వాధీనం..**
**ఎస్ఐ శివ, ట్రైనీ ఎస్ఐ మహేష్..**

**బెళుగుప్ప, డిసెంబర్ 22:**
గ్రామ శివార్లలో తాళాలేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే అంతర్రాష్ట్ర ముఠా లోని ఇద్దరు దొంగలను సోమవారం బెళుగుప్ప మండలం పరిధిలోని గుండ్లపల్లి వద్ద అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శివ అరెస్ట్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన దేవన గౌరి జిల్లా, జగులూరు తాలూకా చిక్కిహల్లి గ్రామానికి చెందిన కుంటన్న అలియాస్ అంజయ్య, శివప్ప అలియాస్ మజ్జిగ శివన్న, వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్ దొంగలు ముఠాగా ఏర్పడి వివిధ ప్రాంతాలలో గ్రామ శివార్లలో తాళాలేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని మొదట రెక్కీ నిర్వహించి అనంతరం ఆ ఇళ్లలో చోరీలకు పాల్పడే వారన్నారు. బెళుగుప్ప మండలంలోని నరసాపురం, యలగలవంకతండా, రామసాగరం గ్రామాల్లో జరిగిన చోరీ కేసుల దర్యాప్తు చేస్తుండగా వీరు ముద్దాయిలుగా తేలిందన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్ వద్ద ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఇద్దరు దొంగలు కుంటన్న అలియాస్ అంజయ్య, శివప్ప ఆలియాస్ మజ్జిగ శివన్న లను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి 1.44 లక్షల రూపాయల నగదు తో పాటు 34 తులాల బంగారు నగలు, 15 తులాల వెండి నగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ముఠా లోనే మరో ముగ్గురు వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్ అనే దొంగలు పరారీలో ఉన్నారన్నారు. తొందరలో వీరిని కూడా అరెస్టు చేస్తామని ఎస్ఐ శివ పేర్కొన్నారు. ఈ ముఠా లోని సభ్యులు జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ తోపాటు ట్రైనీ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రామదాసు, కానిస్టేబుల్ మహమ్మద్ భాష, ముక్కన్న, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర దొంగల ముఠా వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శివ, ప్రక్కన ట్రైనీ ఎస్ఐ మహేష్ ఏఎస్ఐ రామదాసు,సిబ్బంది


సీతారామాంజనేయులుకు అభినందనలు తెలుపుతున్న పి ఆర్ టి యు నాయకులు

# మండల విద్యాధికారి -2 సీతారామాంజనేయులుకు సన్మానం

**యాడికి. డిసెంబర్ 22 :**
యాడికి మండల విద్యాధికారి -2గా బాధ్యత లు తీసుకున్న సీతారామాంజనేయులు కి యాడికి మండల పి ఆర్ టి యు శాఖ పక్షాన సత్కరించి అభినందనలు తెలిపారు. మండలంలోని పలు ఉపాధ్యాయులు సమస్యలు పైన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి -1 %వీ%.కాశప్ప. పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర, రామాంజినేయులు, వీరబ్రహ్మయ్య, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.


సీతారామాంజనేయులుకు అభినందనలు తెలుపుతున్న పి ఆర్ టి యు నాయకులు

# 6 వాహనాలు సీజ్

**రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి...**

**బెళుగుప్ప, డిసెంబర్ 22:**
బెళుగుప్ప మండలం పరిధిలోని గుండ్లపల్లి క్రాస్, బెళుగుప్ప సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు లేని 6 వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు రాయదుర్గం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ రోడ్డుపై తిరిగి వాహనాలకు కచ్చితంగా రికార్డులు పక్కాగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహనాల పై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని పేర్కొన్నారు. అందులో భాగంగానే సోమవారం సాయంత్రం మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్, బెళుగుప్ప సమీపంలోని వివిధ రకాల వాహనాలను తనిఖీ చేయగా రికార్డులు లేని, ప్రభుత్వ రోడ్డు భద్రత నియమాలు పాటించని 6 వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేశామన్నారు.వాటిని బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.


సీజ్ చేసిన వాహనాల వివరాలను తెలుపుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి

# జాతీయస్థాయి కీడలకు విద్యార్థుల ఎంపిక

**ఉపాధ్యాయుల బృందం అభినందనలు..**

**యాడికి, డిసెంబర్ 22 :**
యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి. 8వ తరగతికి చెందిన ఐదు మంది విద్యార్థులు వాలీబాల్, యోగ, బీచ్ వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడి అందులో అండర్ 14 క్రింద వాలీబాల్ పోటీలలో 8వ తరగతికి చెందిన ఎస్ మణికంఠ నెల్లూరు నందు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో విజయం అందుకుని జాతీయస్థాయిలో జనవరి 4న జరగబోయే హిమాచల్ ప్రదేశ్ డెహ్రాడూన్ నందు పోటీలలో పాల్గొనబోతున్నాడు. ఈ విజయానికి కారకులైన పీడీలు చంద్రకళ, శివ శంకర్ మరియు విజేత ఎస్ మణికంఠను ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు, శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించడమైనది. 500 మంది విద్యార్థులు ఉన్న మా పాఠశాల యందు చాలామంది విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ఉన్నప్పటికీ తగినంత క్రీడలకు సంబంధించిన మెటీరియల్ లేనందువలన పిల్లలకు న్యాయం చేయలేకపోతున్నామని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి పిల్లల క్రీడాభివృద్ధి కోసం సహకరించినట్లయితే మంచి ఫలితాలు సాధిస్తామని పీడీలు చంద్రకళ శివశంకర్ కోరారు.


విద్యార్థి మణికంఠ


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు. పీఈటీలు

# ప్రజలకు కష్టమొచ్చినప్పుడు పెద్ద కొడుకులా అండగా ఉంటాం..

## 70 మంది లబ్ధిదారులకు 35.71 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, పయ్యావుల శ్రీనివాసులు..

**బెళుగుప్ప, డిసెంబర్ 22 :**
ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మీ కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, ఆరోగ్య సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయము అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని బెళుగుప్ప, ఉరవకొండ రూరల్, ఉరవకొండ టౌన్ మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు 35.71 లక్షల విలువైన చెక్కులను సోమవారం మంత్రి పయ్యావుల కేశవ్ స్వగ్రామమైన పెద్ద కౌకుంట్ల గ్రామంలోని స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు.

***బెళుగుప్ప మండలం..***
నక్కలపల్లి గ్రామానికి చెందిన బోడిమల్ల దీక్షిత 51,173 రూపాయలు, యలగలవంక తండా నెనావత్ నీలాబాయి 62,038 రూపాయలు, బ్రాహ్మణపల్లితాండ నెనావత్ రాజుభాయి 34,341 రూపాయలు,బెళుగుప్ప నాగభూషణం 50 వేలు, గుండ్లపల్లి బోయ యర్రమ్మ 24,273 రూపాయలు, బెళుగుప్ప బోయ చేసంద్రశేఖర్ 23,400 రూపాయలు,యలగలవంక హరిజన కమలమ్మ 27,384 రూపాయలు, వెంకటాద్రిపల్లి తమ్మినేని శారద 64 వేలు, గంగవరం మదమంచి లక్ష్మీదేవి 51,309 రూపాయలు, సోంపల్లి రమాదేవి రమాదేవి 1,29,480 రూపాయలు, కోనంపల్లి తలారి అనిత 51,631రూపాయలు, చాకలి వంశీ 25,178 రూపాయలు, హరిజన చిన్న 40800 రూపాయలు, పిట్ట నీలకంఠ 90,120 రూపాయలు అందజేశారు.

***ఉరవకొండ రూరల్ ..***
ఆమిద్యాల గ్రామానికి చెందిన బూదగవి మహేష్ 77'063 రూపాయలు, షేక్ తహేరా బేగం 30,028 రూపాయలు, గొర్తి రఘురాములు 1,06,557 రూపాయలు, అంగడి వన్నమ్మ 23,920 రూపాయలు, బట్ట తనుశ్రీ 30,514 రూపాయలు, భూపసముద్రం లక్ష్మీదేవి 27,114 రూపాయలు, బూదగవి గ్రామానికి చెందిన కరణం శ్రీదేవి 20వేలు, బల్లి రమ్యసాయి 43,541 రూపాయలు, మలిగవెల్లి జీవిత 38,700 రూపాయలు, చిన్న ముస్తూరు గ్రామానికి చెందిన బోయ రఘు 40,013 రూపాయలు, బోయ శ్రీనివాసులు 25,800 రూపాయలు, లత్తవరం గ్రామానికి చెందిన బి.రామప్ప 90,915 రూపాయలు, చిన్న పాలు రవికుమార్ 27,114 రూపాయలు, మోపిడి గ్రామానికి చెందిన పిక్కసాని అనంతమ్మ 70,884 రూపాయలు, మూలగిరిపల్లి గ్రామానికి చెందిన దుగ్గప్ప గారి కవిత 20 వేలు, నిర్మెట్ల గ్రామానికి చెందిన బసవి సుంకమ్మ 20 వేలు, నింబగల్లు గ్రామానికి చెందిన శ్యామలమ్మ 1, 50 లక్ష,000, సూర్యనారాయణ 50,306 రూపాయలు,కొంకా భాస్కర్ 30,105 రూపాయలు, పెద్ద కౌకుంట్ల గ్రామానికి చెందిన ఎం. భూలక్ష్మి 20,329 రూపాయలు, వడ్డే తేజ 40 వేలు, చాకలి హనుమంతు 25 వేలు, వి.నగేష్ 30,076 రూపాయలు, అక్కమ్మ 23,795 రూపాయలు, కంచె మారెక్క 43,227 రూపాయలు, ప్యాపిలి


సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, జిల్లా టిడిపి నేత పయ్యావుల శ్రీనివాసులు.

మల్లికార్జున 64,521 రూపాయలు, మంగలి జయమ్మ 30 వేలు, కురుబ మమత 20 వేలు, చిన్న కౌకుంట్ల గ్రామానికి చె రాకెట్ల గ్రామానికి చెందిన ఆర్. సాకమ్మ 30,028 రూపాయలు, తలకాయల ఎర్రిస్వామి 91,476 రూపాయలు, మఠం వీరేష్ 59,847 రూపాయలు, ఎన్. అనూరాధ 20,095 రూపాయలు, మోదుపల్లి సుమలత 65,585 రూపాయలు, బెంచి మహేష్ 20 వేలు, రాయంపల్లి గ్రామానికి చెందిన రేగటి లక్ష్మన్న 1,69,292 రూపాయలు, రేణిమాకులపల్లి మీనుగ వనితమ్మ 20,484 రూపాయలు, షేక్షానుపల్లి గుర్రం కాంతప్ప 1,66,316 రూపాయలు, వై. రాంపురం సుద్దాల రాజశేఖర్ 50,679 రూపాయలు, ఇంద్రావతి బి. జ్యోతి 1,25,000రూపాయలు, అలివేలి లక్ష్మి 35 వేలు అందజేశారు.

***ఉరవకొండ టౌన్..***
ఉరవకొండ టౌన్ కు చెందిన బోయ లలిత 80,960 రూపాయలు, మీనుగా శ్రీ రేఖ 20 వేలు, కొలిమి ఆసిఫ్ 47,732 రూపాయలు, గౌరీకళ వన్నప్ప 40,918 రూపాయలు, బోయ సుజాత 25,541 రూపాయలు, సలవాడి రాము 31,278 రూపాయలు, చింత ముదంబూలు శాంతమ్మ 40 వేలు, జోగి చరణ్ 30 వేలు, చిట్టా దివాకర్ 1 లక్ష, పి.రామనారాయణ 30,600 రూపాయలు, పామిడి జైన్ ఉల్లా 46,084 రూపాయలు, గాజుల సరోజమ్మ 35 వేలు, గోరంట్ల కోమలదేవి 1,47,543 రూపాయలు, కాటిపాపుల కార్తీక్ 73,295 రూపాయలు, జోగి భీమలింగమ్మ 20 వేలు రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన నాయకులు, గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు


వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు, మండల నాయకులు

# గొర్రెల సంతలో ప్రజలకు ఇబ్బందులు

### ఎమ్మార్పీఎస్ నాయకులు..

**యాడికి, డిసెంబర్ 22 :**
యాడికి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే గొర్రెల సంత వల్ల ఈ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గత కొన్ని నెలల నుండి కోన రోడ్డులో ఊరు బయట నిర్వహిస్తున్నారని, దీంతో గ్రామస్తులు, విద్యార్థులు , ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చినా ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా తగు చర్య తీసుకుని గొర్రెల సంతను దూరంగా నిర్వహించాలని కోరారు.
యాడికి గ్రామపంచాయతీకి గత ఆరు నెలలుగా ఈఓ లరని,. ఇంచార్జిగా డిప్యూటిక్ ఎంపీటీవో శశికళను నియమించారని, రెగ్యులర్ ఈవోను నియమించి మిగతా గ్రామ పంచాయతీలకి డిప్యూటిక్ ఎంపీడీవో సేవలను అందించాలని కోరారు .
యాడికి మండల వ్యాప్తంగా కొన్నిచోట్ల వీధిలైట్లు 24 గంటలు వెలుగుతున్నాయి దీని ద్వారా గ్రామపంచాయతీకి విద్యుత్తు బిల్లులు ఎక్కువగా రావడం తోపాటు విద్యుత్ బల్బులు కూడా పాలిపోతాయి వీటి వలన గ్రామపంచాయతీకి లక్షల్లో విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నాయి వీటిని దృష్టిలో పెట్టుకొని పగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలను సిబ్బందిచే ఆర్పి వేసే విద్యుత్ ఆదా చేయడంతో పాటు పంచాయతీ విద్యు బిల్లులు కూడా తగ్గుతాయని వీటిపై అధికారులు గమనించాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు నెలసరి వేతనాలు ప్రతి నెల పడేలా చూడాలని అధికారులకు కోరారు. ఈ మేరకు తహసిల్దార్ ప్రతాపరెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు గురప్ప, దేవరాజ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


కోనరోడ్డులో గొర్రెల సంత వద్ద ప్రజల తిప్పలు


తహసిల్దార్ వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# భూ సమస్యలపై వినతిపత్రం

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య..

**గూడూరు, డిసెంబర్ 22:**
గ్రీవెన్స్ డే సందర్భంగా గూడూరు మండలంలోని ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించి, ఇంటి నివేశ స్థలాలు, భూ సమస్యలు పై తిరుపతి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు యేసుపాకు పెంచలయ్య తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేస్తామని, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ద్వారా అసైన్మెంట్ కమిటీలో పెట్టి భూముల పట్టాలు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.


దళితుల సమస్యలపై వినతిపత్రం ఇస్తున్న యేసుపాక పెంచలయ్య


పూజలు చేస్తున్న బిజెపి నాయకులు

# శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠ

### జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ..

**కౌతాళం, డిసెంబర్ 22:**
కౌతాళంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి నూతన ప్రతిష్టాపన 48 రోజులు పూర్తి కావడంతో ఆధ్యాత్మికంగా శక్తి సిరపడే కాలంగా భావిస్తారు నిత్యం రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారులి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు వెంకన్న , బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్ ,మండల ప్రధాన కార్యదర్శి రామంజి,బిజెపి మండల నాయకులు రామచంద్ర,లింగన్న శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శాలువా పూలమాలతో సన్మానించారు.

# గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### జేఏసికి మద్దతుగా భారీ ర్యాలీ, నిరసన.. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర..

**గూడూరు, డిసెంబర్ 22:**
గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు నుండి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో 500 మందికి పైగా కమిటీ సభ్యులు మరియు విద్యార్థులతో గూడూరును జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు . గూడూరును జిల్లా చేయాలని లేదా నెల్లూరు జిల్లాలో కలపాలన్న నినాదాలతో పట్టణం మారుమోగింది. టవర్ క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఫోరం ఉపాధ్యక్షులు అర్ధనగ్నంగా తల్లకిందులుగా నిల్చుకొని వినూత్న శీర్షసనంతో నిరసన తెలియజేశారు. అనంతరం జేఏసీకి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా అస్తవ్యస్తంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేకపోతే ప్రజల అభిమానాన్ని పొందలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దశరథరామిరెడ్డి, ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, మాకాని వెంకటేశ్వర్లు, ప్రింట్ మీడియా ప్రతినిధులు జమాల్, ఉడతా శరత్ యాదవ్, మల్లవరపు కోటేశ్వరరావు, ఫోరమ్ సభ్యులు దయాసాగర్,క్రాంతి కుమార్ నాగార్జున, అయ్యప్ప, మణి, కుంచం వేమయ్య, ఫోరం మహిళా అధ్యక్షురాలు సాంబమ్మ, చిల్లకూరు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు




నిరసన ర్యాలీ చేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫారం నాయకులు దేగా రవి రాఘవేంద్ర

# గిరిజన గురుకులాల్లో సెక్యూరిటీ గార్డుల జీతాలకు కొర్రీ..

### కుచ్చుటోపీ పెడుతున్న కాంట్రాక్టర్లు.. గిరిజన ప్రజా సమాఖ్య గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద్ నాయక్..

**తనకల్లు, డిసెంబర్ 22:**
గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల జీతాల చెల్లింపులో కాంట్రాక్టర్లు అన్యాయం చేస్తున్నారని గిరిజన ప్రజా సమాఖ్య గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద్ నాయక్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని తనకల్లు మండల తాసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల విద్యా వ్యవస్థలో గత రెండు సంవత్సరాలకు పైగా ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్ సమస్త ద్వారా పనిచేస్తున్న సుమారు 600 మంది సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన ఈ పీ యఫ్ , ఈ ఎస్ ఐ లను సక్రమంగా నెలవారీగా చెల్లించకుండా దాదాపు 14 కోట్లు రూపాయల మేరకు నిధుల దుర్వినియోగం చేసినట్టు మా జాతీయ సంఘం దృష్టికి వచ్చింది కావున ఈ విషయమై గిరిజన ప్రజా సమాఖ్య గిరిజన విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్య శంకర్ నాయక్ ఇప్పటికే జాతీయ గిరిజన శాఖ మంత్రివర్యులతోపాటు జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ ని కలిసి ఈ యొక్క గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అన్యాయంపై న్యాయవిచారణ జరిపించాలని వారు ఇప్పటికే కోరారు .కావున శ్రీ సత్యసాయి జిల్లా లో ఉండే ప్రతి ఒక్క గిరిజన సంక్షేమ గురుకుల హాస్టల్లో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ సిబ్బందికి న్యాయపరంగా వారికి రావలసినటువంటి జీతాలను సక్రమంగా చెల్లించి ఈ కుంభకోణానికి పాల్పడినటువంటి గిరిజన శాఖలో పనిచేస్తున్న అధికారులతో పాటు దీనికి సహకరించినటువంటి వాళ్లను వెంటనే శిక్షించాలని, వారిపై క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ నమోదు చేసి విధుల నుంచి తొలగించాలన్నారు. ఈ కుంభకోణంపై సమగ్రంగా సిబిఐ దర్యాప్తు చేయించాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు కొర్ర సురేంద్ర నాయక్, బి మారప్ప నాయక్, బి శివన్న నాయక్, ఆదినారాయణ, రెండవ తరగతి ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు కోటకొండ కిష్టప్ప, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న గిరిజన ప్రజా సమాఖ్య గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద్ నాయక్

# ఎవరిని అడిగి ఎంజిఎన్ఆర్ ఇజి ఎ-2005 రద్దు..

### ఇది కూలీల మెడకు ఉరి !

2005 లో యూపీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం–2005 ను (ఎం.జి.ఎన్.ఆర్.ఇజి.ఎ) అందరి ఆమోదంతో తీసువస్తే, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎవరిని అడిగి,ఎవరిని సంప్రదించి రద్దు చేసింది. ఏకపక్షంగా రద్దు చేసే అధికారం ఎవరిచ్చారని భారత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకంలో పనిచేస్తున్న కూలీలు రద్దు చేయమన్నారా? ఆ కూలీలకు నాయకత్వం వహిస్తున్న కూలి సంఘాలు, కార్మిక సంఘాలు,ఈ చట్టం రూపకల్పనకు కృషిచేసిన స్వచ్ఛంద సంస్థలు( ఎన్జీవో) మార్చమని,రద్దు చేయమని చెప్పాయా, లేదే.

పార్లమెంటులో ఆమోదం పొందిన వి బీ జి రామ్ జి చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం కంటే బాగున్నదని,దీని ద్వారా కూలీలు మరింత ఎక్కువ ప్రయోజనం, సామాజిక భద్రత పొందుతారని ఎవరు చెప్పారు. ఎవరి ఆమోదం తీసుకున్నారు. పాత చట్టమే కావాలని పార్లమెంటులో పట్టుబట్టినా ఎందుకు రద్దు చేసినట్లు? ఇది కేవలం ఉపాధి హామీ అమలు చేయడం ఇష్టం లేక పొమ్మన లేక పొగ పెట్టినట్లు కాదా. ఒకేసారి రద్దు చేయలేక అంచలంచెలుగా తొలగించే ప్రయత్నం అని ఎందుకు అనుకోకూడదు.

ఎన్ఆర్ఈజీఏ నేపథ్యం ఆనాడు దేశంలో కూలీలు ఎదుర్కొంటున్న అమానవీయమైన ఆకలి చావులు,వలసలు, ఆత్మహత్యలే.వారికి పని హక్కు గా ఉండాలని, ప్రత్యేక పార్లమెంటరీ కమిటీ ద్వారా దేశవ్యాప్తంగా పర్యటించి,స్వచ్ఛంద సంస్థలు,రైతు,కూలి సంఘాలు,మేధావులను సంప్రదించి,వారి ఆలోచనల మేరకు రూపొందించబడింది.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం బడ్జెట్లో ఈ పథకానికి గణనీయంగా నిధులను తగ్గించి,పనిచేసిన కూలీలకు చట్టప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించడం లేదు,రేక్కాడితే గాని డొక్కాడని నైపుణ్యం లేని కూలీలకు వరప్రధాయిని అయిన ఈ పథకం,దేశంలో ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు సాధారణ ప్రజలు ధైర్యంగా బ్రతక గలిగారు.అలాంటి ఈ చట్టాన్ని లేకుండా చేసే ప్రయత్నం దుస్సాహసం, దుర్మార్గం,అమానవీయం కాదా?ఇది ముమ్మాటికీ కూలీల మెడకు ఉరి వేసి చంపడం అనాధలు గా, మార్చి బానిసత్వం లోకి నెట్టే నెట్టడమే.

పాత చట్టం కంటే కొత్త చట్టం మంచిదా,చెడ్డదా అనే చర్చ కూడా జరగలేదు. అలాంటప్పుడు దానికంటే ఇది మంచిదని,అమాత్యులు చెబితే,తన సొంత భజన మీడియాలో కూతలు,రాతలు రాస్తే సరిపోతుందా? ఇదే కదా దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమనడం.



ఎంజీఎన్ఆర్ఈజీఏ– 2005 చట్టం షెడ్యూల్ 1 సెక్షన్ 6 ప్రకారం కనీస వేతనం చెల్లించాలి.సెక్షన్ 3 ప్రకారం పనిచేసిన 15 రోజుల లోపల కూలి డబ్బులు చెల్లించాలి, అలా చెల్లించని పక్షంలో సెక్షన్ 4 ఆఫ్ 1936 ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి. సెక్షన్ 27 షెడ్యూల్ 2 ప్రకారం పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి.సెక్షన్ 25 ఆఫ్ 1976 ప్రకారం ఆడ మగ తేడా లేకుండా సమాన పనికి సమాన వేతనం,పని వద్ద ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం,పని చేయలేనంత కాలం నిరుద్యోగ భృతి, మరణిస్తే ఉచిత ఇన్సూరెన్స్, సెక్షన్7 ప్రకారం ఇందులో ఏది ధిక్కరించినా కూలీలు కోర్టుకు వెళ్లే హక్కును కల్పించిన కూలీల పకడ్బందీ చట్టం.

కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టం షెడ్యూల్1 సెక్షన్ 4(2) ప్రకారం ఆస్తుల కల్పనకు సంబంధించిన పనులను మాత్రమే చేయాలి. ఈ పనులు స్కిల్డ్ లేబర్ మాత్రమే చేస్తారు.అంటే నైపుణ్యం లేని కూలీల బాగోగులు ఇందులో కనపడవు. సెక్షన్ 4(1)నుంచి సెక్షన్ 4( 3) వరకు అన్ని పనులను గ్రామపంచాయతీ ఇతర పనులతో అనుసంధానం చేయడం వల్ల ఉపాధి హామీ పనులకు ప్రాధాన్యత లేకపోవడం.సెక్షన్ 16,17,18,19 ప్రకారం పర్యవేక్షణ కేవలం జిల్లా కలెక్టర్ కుమాత్రమే ఉంటుంది.సెక్షన్ 4(5)సెక్షన్ 22(4)ప్రకారం రాష్ట్రాల వారిగా నిధులు కేటాయించడం వల్ల ఆయా రాష్ట్రాలు అమలు జరిపే శక్తి సామర్థ్యాలపై ఈ పథకం ఆధారపడి ఉంటుంది.సెక్షన్ 23,24 ప్రకారం బయోమెట్రిక్ ధ్రువీకరణ, జియో ట్యాగ్, రియల్ టైం,డాష్ బోర్డు,లాంటి అనేక నిబంధనలను పెట్టి కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తుంది.

ఎంజిఎన్ఆర్ఇజిఎ లో గ్రామ కార్యదర్శి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరూ ప్రత్యక్ష బాధ్యత కలిగి పటిష్టంగా ఉన్న చట్టం.వి బి జి రామ్ జి చట్టం ద్వారా 150 పని దినాలను 125 కు కుదించి,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పని దినాలు పెంచడానికి వీలు లేకుండా పోయింది.40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి,అంటే ఆయా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బట్టి వారి దయాదాక్షిన్యాలను బట్టి ఈ పథకం అమలు జరుగుతుంది. వ్యవసాయ పనుల కాలంలో 60 రోజులు పని పెట్టకూడదు. అంటే వ్యవసాయ కూలీలు కూలి రేట్లు పెంచుకునే అధికారం లేకుండా, రాయలసీమ లాంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో పని అడగడానికి వీలు లేకుండా చేసి, పెత్తందార్లు ఎంత కూలి ఇస్తే అంతకే పని చేసే బానిసత్వంలోకి నెట్టి, సామాజిక రక్షణ నుండి కష్టజీవులను దూరం చేసేదే ఈ వి బి జి రామ్ జి చట్టం.

***కె.వి రమణ, మాజీ స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్.ఆర్.పి) సోషియల్ ఆడిట్, ఉపాధి హామీ, అనంతపురం.***



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నేతలు

# ఎమ్మిగనూరును జిల్లా కేంద్రం చేయాలి

**మాచాని సోమప్ప కూడలిలో మానవహారం .. విద్యార్థి యువజన సంఘాల నిరసన ..**

**ఎమ్మిగనూరు , డిసెంబర్ 22:**
ఎమ్మిగనూరును జిల్లా కేంద్రం ప్రకటించాలని, ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జేపీసీ నాయకులు రంగయ్య,రాజేష్ ,దేవదానం చార్లెస్ డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి యువజన, ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించాయి. సోమప్ప కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆదోనికి వ్యతిరేకించడం లేదు కానీ ఎమ్మిగనూరు ప్రాంతం కూడా అభివృద్ధి చేయాలని జిల్లా గా యెమ్మిగనూరు ను ప్రకటించాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ఎమ్మిగనూరు అన్ని రకాల వారినీ శాంతికి నిలయం వేల ఎకరాలు వ్యవసాయ సాగు భూములు ఉన్న ప్రాంత నిరంతరం తాగునీరు కలిగిన ప్రాంతం ప్రక్కనే తుంగభద్ర నది తీరం కలిగిన ప్రాంతం అన్ని మతాలకు ,కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతము మన యెమ్మిగనూరు అని తెలిపారు.ఎమ్మిగనూరు ప్రాంతం ని ఆనుకొని ఉన్న మంత్రాలయం,పత్తికొండ,ఆదోని కోడుమూరు వంటి నియోజక వర్గాలు అనుకొని మధ్యలో ఉన్న ప్రాంతం ఉన్న ఈ నియోజక వర్గంలోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు బనవాసి లో వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది. ఈ ప్రాంతంలో అనేక మంది చేనేతలను నమ్ముకొని చేనేతలు నివసిస్తున్నారు కానీ వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడం వలన ఎక్కువ ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి వస్త్రాలకు బ్రాండ్ సంపాదించుకోకుండా ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇదే బ్రాండ్ తో దేశ విదేశాలకు వస్త్ర వ్యాపారంగం కు ఆదరణ ఏర్పడుతుంది అని ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది అని తెలిపారు. భాగుసిరు పుష్కలంగా ఉన్నాయి జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి ఆర్ డి యస్ కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుంది. అలాగే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే పక్కనే ఉన్నా మంత్రాలయం దేవస్థానం ఉన్నందున దేశంలో ఉండే అనేక భక్తులు వస్తుంటారు వెలుతుంటారు కాని వారికి అన్ని రకాలుగా ఒక మహా నగరంగా ఏర్పాటు అవుతుంది అంతేకాక ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆదోని ను పారిశ్రామికంగా అభివృద్ధి చెంది రెండు ప్రాంతాల మధ్య ప్రభుత్వ కార్యాలయలు ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు,ఆదోని జంట నగరాలుగా అభివృద్ధి అవుతాయి అన్నారు. అలాగే వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి రైతాంగం కు లక్షల ఎకరాలు నీరు అందించాలి పత్తికొండ లో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగం అభివృద్ధి చేస్తే ఈ ఐదు ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను పరిగణలోకి ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంతో పాటు ప్రక్కన ఉన్న ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు అభివృద్ధి చేయాలని. అలాగే ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ఆదోని కోసం అడుగుతున్నారు తప్పు లేదు కానీ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కూడా చొరవ చూపాలి అని విద్యార్థి, యువజన,ప్రజాసంఘాలు గా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో నాయకులు చార్లెస్,స్వామి,రాము, రాజోలెప్ప, నాని, గోవింద్,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు



# కర్నూలు పార్లమెంటు అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను కలిసిన టీడీపీ నేతలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
ఆదోని పట్టణంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను పెద్దకడబూరు టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, జాలవాడి టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలుగా కొత్తగా నియమితులైన గుడిసె కృష్ణమ్మకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పెద్దకడబూరు మండలంలోని రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమన్న, మల్లేష్, తాయన్న, శాంతప్ప, హుస్సేన్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.



గుడిసె కృష్ణమ్మను సన్మానిస్తున్న దృశ్యం

# ఆదోని ప్రత్యేక జిల్లా కోసం పోరాటం ఆగదు

**జాలవాడి ఎంపీటీసీ కురువ వెంకటేశ్**

**పెద్దకడబూరు, డిసెంబర్ 22 :**
పశ్చిమ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఆదోని ప్రత్యేక జిల్లా కావాల్సిందేనని పెద్దకడబూరు మండలం జాలవాడి గ్రామ ఎంపీటీసీ సభ్యులు కురువ వెంకటేష్ స్పష్టం చేశారు. ఆదోని ప్రత్యేక జిల్లా కోసం ఆదోని పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఎంపీటీసీ కురువ వెంకటేష్ పూలమాల వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత నియోజకవర్గాలైన ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని నుండి ప్రతి ఏడాది ఉపాధి కోసం వేలాది మంది కూలీలు వలసలు వెళుతున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి వాటిలో మెరుగు పడాలంటే ఆదోని ప్రత్యేక జిల్లా కావాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి పశ్చిమ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆదోని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని, ఇందు కోసం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వెంట ఎందాకైనా నడుస్తామని ఎంపీటీసీ వెంకటేష్ తెలిపారు.



ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి పూలమాల వేసి సన్మానిస్తున్న ఎంపీటీసీ కురువ వెంకటేష్








జిల్లా కోసం ఊరేగింపుగా వస్తున్న వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు . దీక్షలో పాల్గొన్న బుట్ట రేణుక, కంగంటి శ్రీదేవి, ఎస్వీ మోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు రుద్రగౌడ్ .దీక్షలో కూర్చున్న వారికే అభినందనలు తెలుపుతున్న ఎస్వీ మోహన్ రెడ్డి

# ఆదోని జిల్లా ఇస్తారో లేదో తేల్చి చెప్పండి

## రిలే నిరాహార దీక్షలకు వైకాపా మద్దతు .. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి..

**ఆదోని, డిసెంబర్ 22:**
కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదోని జిల్లా చేస్తారో లేదో తేల్చి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దీక్ష శిబిరంలో ప్రజలను ఉద్దేశించి జరిగిన సభలో కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదోని జిల్లా చేయాలన్న డిమాండ్తో 32 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు వైకాపా నాయకులు కార్యకర్తలు మద్దతు ప్రకటిస్తూ సోమవారం ఉదయం పార్టీ కార్యాలయం నుంచి భారీ ఊరేగింపుగా నిరాహార దీక్ష శిబిరం కు వచ్చారు. నిర్మల్ థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ రావు, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే కంగంటి శ్రీదేవి , ఎమ్మిగనూరు రుద్ర గౌడ్, వైకాపా మహిళా నాయకురాలు శశికళ, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ రామలింగేశ్వర యాదవ్, ఇంకా భారీ సంఖ్యలో నిరాహార దీక్షలో కూర్చోడం జరిగింది. దీక్ష చేస్తున్న వారిని జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. సభలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో ముందుకు రాలేదని స్పష్టం చేశారు. ఆనాడు వచ్చి ఉంటే కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తెచ్చి జిల్లా తీసుకొని వచ్చేవారు మని ఆయన స్పష్టం చేశారు. అందువల్లనే జగన్మోహన్ రెడ్డి దృష్టికి మెడికల్ కాలేజీ గురించి తీసుకొని రావడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం మెడికల్ కాలేజీని నిర్మాణం ప్రారంభించామని స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని నిలిపివేసి పేదలకు వైద్యం అందకుండా చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో చిన్న చిన్న పట్టణాలను జిల్లాలుగా మారుస్తూ ఈరోజు ఆదోని పెద్ద పట్టణాన్ని జిల్లాగా మార్చకపోవడం చాలా దారుణమని అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడైతే వెంటనే జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి ప్రజలే డబ్బులు వేసుకొని జిల్లా కావాలంటూ ఉద్యమం చేస్తున్నప్పటికీ ఇంకా చంద్రబాబు నాయుడుకు జిల్లా చెయ్యాలన్న యువజన రాకపోవడం చూస్తుంటే
చంద్రబాబుకు అసలు విజన్ ఉందా అనే ఆయన ప్రశ్నించారు. ఆదోని ప్రజలే కాకుండా మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ ప్రాంతాల ప్రజలు కూడా ఆదోని జిల్లా కావాలని కోరుకోవడం జరుగుతుందని అందువల్లనే ఆదోని డివిజన్లో ఉన్న ఐదు నియోజకవర్గాలలో ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ తెలుగుదేశం నాయకులు కళ్ళు తిరగకపోవడం చాలా దారుణమని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎమ్మిగనూరు జిల్లా కావాలని బివి నాగే శ్వర్ రెడ్డి చేస్తున్న ఆందోళన కేవలం నాయకులు పోటీగా పెట్టడం వల్లే




జరుగుతుందని అన్నారు. అయితే ఎమ్మిగనూరులో ఉన్న ఇతర పార్టీలు అలాగే ఇతర ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున దీక్షలు చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఎమ్మిగనూరు శాసనసభ్యుడు బివి నాగేశ్వర్ రెడ్డి కి ఆదోని ప్రజల జిల్లా కోరినప్పుడే ఎమ్మినూరు జిల్లా కావాలని డిమాండ్ ఎందుకు తీసుకుని వచ్చారని, దమ్ముంటే ముఖ్యమంత్రితో మాట్లాడి ఎమ్మిగనూరుజిల్లా చేసుకోవాలని ఆయన సవాల్ చేశారు, నిజంగా నాగేశ్వర్ రెడ్డి కేవలం పోటీగా ఉద్యమం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఉన్నటువంటి ఆకాంక్ష మేరకే తాము కూడా దీక్షలో పాల్గొంటున్నట్లు చెప్పారు. జేఏసీ నాయకులు పట్టు విడవకుండా ఉద్యమం సాగించాలని అందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచనల నుంచి జిల్లా ఉద్యమం పుట్టిందని ఆయన పేర్కొన్నారు. కులాలు మతాలకు అతీతంగా జిల్లా ఉద్యమం కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వెనుకబడ్డ ఆదోని డివిజన్ ప్రాంతానికి జిల్లా వస్తేనే అభివృద్ధి అవుతుందని అందువల్లనే ప్రజలంతా కూడా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం సాగిస్తున్నారని అన్నారు. ఆదోని జిల్లా ఉద్యమం రాజకీయ నాయకుల నుంచి పుట్టింది కాదని ఇది ప్రజల నుంచి పుట్టింది అని ఆయన పేర్కొన్నారు. ఉద్యమంలో పాల్గొనడానికి వస్తున్న విద్యార్థులకు భయపెట్టేందుకు పోలీసులు నోటీసులు ఇవ్వడం చాలా దారుణమని అన్నారు. ప్రజలను భయపెట్టి ఆందోళనలను ఆపలేరని సాయిప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు
మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జిల్లా ఇస్తాము లేదా ఇవ్వమని వెల్లడి చేయాలి తప్ప ప్రతిపాదనలు రాలేదు, ఎవరు మా దృష్టికి తీసుకురాలేదు అని చెప్పడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఎంత మాత్రం తగదని అన్నారు. తెలుగుదేశం నాయకులు తలోరకంగా ఆదోని జిల్లాపై మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. తిక్కా రెడ్డి చూస్తే అసలు నిరాహార దీక్షలో లాభం లేదని అసలు ముఖ్యమంత్రి కే ఎలాంటి ప్రతిపాదన ఆదోని జిల్లా గురించి లేదని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు రాష్ట్రంలో జరిగే ప్రతి చిన్న అంశం ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఆయన నోటీసులు కచ్చితంగా ప్రతిరోజు పోతుందని అలాంటప్పుడు ఆదోని జిల్లా ఎవరు కోరలేదని చెప్పడం ప్రజలను అపహాస్యం చేసినట్లేనని బాలనాగరెడ్డి పేర్కొన్నారు. ఆదోని జిల్లా ఇస్తామంటే తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు వద్దకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాకాకుండా మాయమాటలు చెప్పడానికి పిలిస్తే మాత్రం వచ్చేది లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఆదోని కోరుతున్న ప్రజల పక్షం నుంచి జేఏసీ వెళ్లి ముఖ్యమంత్రితో చర్చించినప్పుడు కచ్చితంగా ఇప్పుడే జిల్లా ఇవ్వాలని కోరాలి తప్ప హామీ ఇస్తే మాత్రం వ్యతిరేకించండి అని జేఏసీ నాయకులను బాలనాగరెడ్డి కోరారు. అవసరమైతే తాము వైకాపా నేత జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకుని వెళ్లి జేఏసీ నాయకులకు వైకాపా అధికారంలోకి వస్తే ఆదోని జిల్లా చేస్తామని హామీ ఇస్తామని ఆయన జె ఎస్ సి నాయకులను కోరారు. వైకాపా నేత జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మడమతిప్పే ప్రసక్తే లేదని బాలనాగరెడ్డి స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పరిపాలన సౌలభం కోసం ఆనాడు పార్లమెంటును



మాట్లాడుతున్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిఎస్వీ మోహన్ రెడ్డి

నియోజకవర్గంగా మార్చారు కాబట్టి తాము ఆదోని జిల్లాను చేయమని అడగలేదని అన్నారు. వైకాపా నాయకుడు మళ్ళీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రాంపురం రెడ్డి సోదరులు జగన్మోహన్ రెడ్డి పై ఒత్తిడి తెచ్చి అయినా సరే ఆదోని జిల్లాను చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఆదోని మెడికల్ కాలేజీకి ఎమ్మెల్యేలంతా కలిసి వెళ్లి మెడికల్ కాలేజ్ తెచ్చామని పేర్కొన్నారు. ఆదోని జిల్లా చేస్తే ప్రజలు తమ అవసరాల కోసం, వైద్యం కోసం ఇతర పనుల కోసం 150 కిలోమీటర్ల దూరం ఉన్న కర్నూలుకు వెళ్లే పరిస్థితి తప్పుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్ష ఈరోజు డివిజన్ అంతట కూడా ఐదు నియోజకవర్గాలలో జిల్లా కావాలన్నా ఆకాంక్ష ఉందని కాబట్టి వెంటనే జిల్లా చేసి తీరాలని ఆయన డిమాండ్ చేశారు.
జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యమం సాగిస్తామని ప్రజలతో మమేక్యమవుతామని ఆయన స్పష్టం చేశారు. దీక్షలో ఈరోజు వైకాపా పార్టీ నాయకులంతా తరలివచ్చి కూర్చోవడం జరిగిందని చెప్పారు. ఆలూరు ఎమ్మెల్యే ఆపరేషన్ వల్ల దీక్షలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ఆదోని జిల్లా కోసం సాగుతున్న ఉద్యమానికి వైకాపా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ లు ప్రైవేట్ పరం చేయరాదనికూడా వైకాపా ఉద్యమం పెద్ద ఎత్తున సాగిస్తూ ఉందని చెప్పారు. ప్రజలు సాగిస్తున్న ఆదోని జిల్లా ఉద్యమానికి తాము పూర్తి మద్దతు ప్రకటిస్తామని ఎస్వీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.
వైకాపా పార్టీ కార్యకర్తలు ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆదోని జిల్లా ఉద్యమం మరింత ఊపు అందుకుంది

# కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మకు సన్మానం

**కౌతాళం, డిసెంబర్ 22:**
కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మను కౌతాళం మండలం కేంద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గుడిసె కృష్ణమ్మను కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాహనాలతో బారీ ర్యాలీగా వెళ్ళి రామారావు విగ్రహనికి గజామల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో మండలం నందు ముఖ్య నాయకులు టిప్పుసుల్తాన్, అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప,రామలింగ , సతీష్ నాయుడు, మండల అధ్యక్షులు సురేష్ నాయుడు,కాత్రికి చంద్ర, బసవరాజు, లక్కేగోవిందు, కకమ్ మల్లయ్య, శివ చూడి, గోపాలయ్య, లవకుశ, గోవిందు, కురువ నాగేష్ పాల్గొన్నారు.



గుడిసె కృష్ణమ్మను సన్మానిస్తున్న దృశ్యం

# భాష్యంలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవం

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 22:**
ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం స్కూల్లో సోమవారం గణిత ఉత్సవాన్ని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ , జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో గణిత ఉత్సవాన్ని నిర్వహించారు. గణితం కు సంబంధించి కాలిబర్ టెస్టులు, రామానుజన్ క్విజ్ కాంపిటీషన్, మ్యాథ్స్ ఎక్స్పో, గణితం కు సంబంధించిన రంగవల్లిలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ గణితం పై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టిన రామానుజన్ ను ఆయన జయంతిని డిసెంబర్ 22 న స్మరించుకోవడం అభినందనీయమన్నారు. లిటిల్ ఛాన్స్ ప్రధానోపాధ్యాయులు అనురాధ మాట్లాడుతూ గణితంలోని మేలకువలను మనకు తెలియజేశారని విద్యార్థులతో తెలిపారు. ఈ గణిత ఉత్సవంలో మాథ్స్ టీచర్ నాగరాజ, అన్సర్, ఈశ్వర్,,స్వాతి లను విద్యార్థుల కరతాల ధ్వనులతో మధ్య సన్మానించారు. తల్లిదండ్రులు గణిత ఉత్సవంలో పాల్గొని విద్యార్థులు చూపిన ప్రభువను కొనియాడారు.



# ఆదోని జిల్లా సాధన దీక్షలకు వైకాపా మద్దతు

**కౌతాళం, డిసెంబర్ 22:**
ఆదోని జిల్లా సాధన దీక్షలకు వైకపా నేతలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి , ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపి బుట్టా రేణుక , మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్రెడ్డి , కౌతాళం మండలం కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, పిఏ వెంకటరామిరెడ్డి




ఎమ్మెల్యే బాల నాగిరెడ్డిని సన్మానించిన దేశాయ్ ప్రహల్లాద ఆచారి, మామ్ సబ్



ఆదోని జిల్లా కోసం బయలుదేరిన కౌతాళం మండలం వైయస్సార్ పార్టీ నాయకులు

,మండల కో ఆప్షన్ నెంబర్ మాబూసాబ్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కౌతాళం సర్పంచ్ పాల్ దినాకర్, మాజీ హైస్కూల్ చైర్మన్ వడ్డే రాము, బాపురం గుర్నాథ్ రెడ్డి, జైపాల్ ఉమాపతి, సమద్ ,వార్డ్ మెంబర్ రామకృష్ణ , ఎంపీటీసీ ముఖన్న, నది చారి లింగన్న గౌడ్ మరియు, కౌతాళం మండలం వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు ,నాయకులు కార్యకర్తలు ,సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ తదితరలు పాల్గొన్నారు.







దీక్షలో పాల్గొన్న వై ప్రదీప్ రెడ్డి వెంకటరామిరెడ్డి దేశాయ్ ప్రాళదాచారి. పాల్ దినకర్ ఎంపీపీ బుజ్జి స్వామి వడ్డే రామ్

# ఓబులాపురం కదిలిన వలసల బండి

**కౌతాళం, డిసెంబర్ 22:**
మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో గ్రామస్తులు వలస బాట పట్టారు ఈ సంవత్సరము అధిక వర్షాల వల్ల మిరప ,పత్తి, ఉల్లి ,వరి ,తదితర పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయి ఇందుకు %వాజ% కాలువ నీళు కూడా జనవరి 10వరకే



ఉన్నందువలన పనులు లేక గుంటూరు, తెలంగాణ కు మిరప కాయలు తెంచడానికి పిల్లపాపలతో బయలుదేరారు కావున ఈ కూటమి ప్రభుత్వం ఉన్న ఊర్లలోనే ఉపాధి పని మొదలుపెట్టి వలసలు అరికట్టాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



వలస వెళ్తున్న ఓబులాపురం గ్రామస్తులు

# రజనీకాంత్ 50ఏళ్ల సినీ ప్రస్థానం




థియేటర్‌కు వెళ్లి చూసి థ్రిల్ అయిన రమ్యకృష్ణ


తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ కెరీర్‌లోనే ఎవర్ గ్రీన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చిత్రం 'పడయప్ప' తెలుగులో 'నరసింహ'మరోసారి ప్రేక్షకులను అలరిస్తోంది. రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈ చిత్రాన్ని ఈ నెల 12న థియేటర్లలో రీ రిలీజ్ చేశారు. 1999లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించింది.రజనీకాంత్ సరసన సౌందర్య, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ముఖ్యంగా నీలాంబరి పాత్ర సినీ చరిత్రలో నిలిచిపోయింది. ఆ పాత్రకు ప్రాణం పోసిన రమ్యకృష్ణ నటన ఇప్పటికీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. రీ రిలీజ్ సందర్భంగా తాజాగా రమ్యకృష్ణ స్వయంగా థియేటర్లో 'పడయప్ప'ను వీక్షించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ 'ఫస్ట్ టైమ్ 'పడయప్ప' మూవీని థియేటర్లో చూశాను' అని పేర్కొన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రజనీకాంత్ ? రమ్యకృష్ణ మధ్య వచ్చే సీన్స్ ఇప్పటికీ అభిమానులకు ప్రత్యేకం. ముఖ్యంగా నీలాంబరి అజ్ఞాతవాసం ముగించుకుని, చాలా ఏళ్ల తర్వాత 'నరసింహ'ను ఎదుర్కొనే సీన్ సినీ చరిత్రలోనే ఐకానిక్‌గా నిలిచింది. డైలాగ్స్, బీజీఎం, ఇద్దరి నటన థియేటర్లో మరోసారి గూస్‌బంప్స్ తెప్పించాయి. ఆ సీన్ వచ్చిన సమయంలో థియేటర్లో ఫ్యాన్స్‌తో కలిసి రమ్యకృష్ణ కూడా ఆ క్షణాలను ఆస్వాదించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతూ, 'నీలాంబరి ఇస్ నాట్ జస్ట్ ఎ క్యారెక్టర్? ఇట్'స్ ఎ లెజెండ్' అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. రీ రిలీజ్ అయినప్పటికీ 'పడయప్ప'కు వస్తున్న రెస్పాన్స్ చూస్తే? ఈ సినిమా నిజంగా క్లాసిక్ అని మరోసారి నిరూపితమవుతోంది.

# సమంతకూ తప్పని అభిమానుల తాకిడి



అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.

# దేశభక్తి మాత్రమే కాదు..కథాబలం ముఖ్యం




'ఛావా', 'ధురంధర్'.. ఈ రెండు సినిమాలు ఊహించని స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఈ సినిమాల విజయానికి ప్రధాన కారణం వీటి నేపథ్యం మాత్రమేనని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ రెండూ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కడం వల్లే విజయం సాధించాయంటూ వస్తోన్న కామెంట్స్‌పై విక్కీ కౌశల్ స్పందించారు. అలా అనడం సరికాదని.. నేపథ్యంతో పాటు వీటిలో ఎన్నో ఎమోషనల్ సన్నివేశాలు ఉన్నాయని అన్నారు.

'దేశభక్తి.. సినిమా విజయాలకు ఇది ఒక ఫార్ములా కాదు. అలా చెబితే అవమానించడమే అవుతుంది. దేశభక్తి నిర్వచించలేని ఓ అనుభూతి. దాన్ని మన సినిమాలు, సాహిత్యం, క్రీడలతో నిరంతరం చాటుకుంటూనే ఉండాలి. దేశంపై మనకున్న గౌరవం, ప్రేమకు నిదర్శనమే ఇలాంటి చిత్రాలు. మన దేశం గొప్పతనాన్ని ప్రపంచం ముందు చాటిచెప్పడానికి ఇదో మార్గం. 'ఛావా' లాంటి గొప్ప చిత్రంలో నటించినందుకు నాకెంతో గర్వంగా, ఆనందంగా ఉంది' అని విక్కీ కౌశల్ అన్నారు. శంభాజీ మహారాజ్ వీరగాథగా విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'ఛావా' లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ హిస్టారికల్ ఫిల్మ్ ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూ.807 కోట్లు వసూలు చేసింది. ఇక తాజాగా వచ్చిన 'ధురంధర్' శత్రుదేశమైన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థల్ని మూలాలతో సహా పెకిలించి.. అంతమొందించేందుకు భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చేపట్టిన రహస్య ఆపరేషన్ నేపథ్యంలో రూపొందింది. దేశభక్తి అంశాలతో ముడిపడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ 17 రోజుల్లో రూ.845 కోట్లు వసూలు చేసినట్లు చిత్రబృందం తెలిపింది.




# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

# అనీల్ రావిపూడి అదుర్స్

సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్టాట్రజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు.నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.